# పేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



## బీజేవైఎం నాయకులు అరెస్ట్

నారాయణపేట టౌన్ ఆగస్టు27
(వుదయం ప్రతినిధి)

బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఫీజుల బకాయి బిజెపి లాడాయి కార్యచరణలో భాగంగా బీజేవైఎం ఆధ్వ ర్యంలో గురువారం నారాయణపేట లోని సత్యనారాయణ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్ర మాన్ని ఉద్దేశించి బీజేవైఎం పట్టణ అధ్య క్షుడు మణిశంకర్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబ ర్స్మెంట్ ఇవ్వడం లో నిర్లక్ష్య ధోరణి వ్యవహరి స్తుందని అన్నారు. విద్యా ర్థులకు 2021 నుండి ఇప్ప టివరకు నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల ఆగ్రహం వల్ల గద్దె దిగడం జరిగిందని నేడు కాంగ్రెస్ కూడా అదే ధోరణి వ్యవహరిస్తే విద్యా ర్థులు వారిని కూడా గద్దె దించుతారని హెచ్చరించా రు.ఇప్పటికైనా నిర్లక్ష్య ధోరణి వీడి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ , రియంబర్స్మెంట్స్ విడుదల చేసి చిత్తశుద్ధి నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేవైఎం ఆధ్వ ర్యంలో ఇంకా పెద్ద ఎత్తున కార్య క్రమాలు నిర్వహించి వారికి రావలసిన బకాయి లను విడుదల చేయించే కార్య చరణ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి చేతన్, మనీ మోడీ, అంజి, అన్వేష్, బాలకృష్ణ, అశోక్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో హైటెక్ సిటీలోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పరామర్శించారు. గవర్నర్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి గారి వెంట ఎంపీ శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు కూడా ఉన్నారు.

# నేడు కొల్లూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

వుదయం, తెల్లాపూర్
ప్రతినిధి(ఆగస్టు 27)



రామచంద్రపురం మండలం కొల్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు కొల్లూ ర్‌లోని BRG గార్డెన్‌లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశానికి పటాన్‌చె రువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కా ర్యాలయం కోరింది.

# ధర్మారం పాఠశాలలో అంగరంగ వైభవంగా రాఖీ పౌర్ణమి సంబరాలు



మిరుదొడ్డి, ఆగస్టు 27, వుదయం:
రాఖీ పండుగను పురస్కరించుకుని మిరుదొడ్డి మండలం ధర్మారం ప్రాథ మికోన్నత పాఠశాలలో బుధవారం రాఖీ పౌర్ణమి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రంగురం గుల దుస్తులతో పిల్లలందరూ పండుగ వాతావరణంలో సందడి చేశారు. అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్లుగా ఒక రికొకరు రాఖీలు కట్టుకొని "నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష" అని ప్రతిజ్ఞ చేశారు. పండుగ ప్రా ధాన్యతను చాటిచెప్పారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ మాట్లాడుతూ.. పిల్లలకు పండుగల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. ఇలాంటి వేడుకల వల్ల విద్యార్థుల్లో సోదరభావం, దేశభక్తి పెంపొందుతుందన్నారు. రాఖీ పౌర్ణమి సంబరాల్లో రాఖీలు, మిఠాయిల పంపకం ధర్మారం గ్రామ నివాసి మిరు దొడ్డి మండల కాంగ్రెస్ నాయకులు వర్ధ మహేందర్ చేతుల మీదుగా జరిగింది. వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు మంజుల, రాజు, కవిత, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 800 మంది ఓటర్లకు నోటీసులు




* అధికారుల నిర్లక్ష్యంతో తప్పులతడకగా ఓటరు నమోదు ప్రక్రియ
* నోటీసులపై సమాధానం అడిగితే దాటవేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మిరుదొడ్డి, ఆగస్టు 27, వుదయం:
మిరుదొడ్డి మండల కేంద్రంలో ఓటరు నమోదు, పరిశీలన ప్రక్రియపై గందర గోళం నెలకొంది. అధికారులు సరైన స్థాయిలో పరిశీలన చేయకపోవడంతో ఓటర్ల వివరాల్లో తప్పులు దొర్లుతు న్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని సుమారు 800 మంది ఓటర్లకు నోటీసులు జారీ కావడం చర్చ నీయాంశంగా మారింది. నోటీసులు ఎందుకు వచ్చాయి, వాటికి ఎలా సమాధానం ఇవ్వాలి అనే విషయాలపై రెవెన్యూ సిబ్బందిని సంప్రదిస్తే సరైన సమాచారం ఇవ్వకుండా దాటవేస్తు న్నారని ఆరోపిస్తున్నారు. నోటీసులు అం దుకున్న ఓటర్లకు కారణాలు, తదుపరి ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పైస్థాయి అధికారులు వెంటనే స్పందించి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఓటర్లకు అవగాహన కల్పిం చడంతో పాటు, నోటీసుల జారీకి గల కారణాలను స్పష్టంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లాకు ఉన్నత ర్యాంకింగ్ సాధించాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక
నారాయణపేట టౌన్ ఆగస్టు27
(వుదయం ప్రతినిధి)



పీఎం డీ డీ కే వై కార్యక్రమం కింద నమో దవుతున్న డేటాను సమగ్రంగా పరిశీ లించి, జిల్లాకు మెరుగైన ర్యాంకింగ్ సాధించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. పీఎం డీ డీ కే వై పై ముఖ్య కార్యదర్శి నాలుగు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించనున్న సమావేశానికి ముందుగా నిర్వహించిన సమీక్షలో పలు అంశాలను అధికారులు పరిశీలించారని, ఈ సందర్భంగా పీఎం డీ డీ కే వై పోర్టల్‌లో డేటా నమోదులో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించామ ని, కేవలం డేటా ఎంట్రీగా కాకుండా జిల్లాలో శాఖలు చేపట్టిన ప్రతి కార్యక్ర మాన్ని సరైన సూచిక కింద నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పీఎం డీ డీ కే వై పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించిన టార్గెట్, అచీవ్‌మెంట్, అవుట్‌పుట్ ఇండికేట ర్లు, అవుట్‌కమ్ ఇండికేటర్లు తదితర అంశాలపై అధికారులు పూర్తి అవగా హన కలిగి ఉండాలని తెలిపారు. తమ శాఖకు నేరుగా సంబంధించిన కార్యక్ర మాలతో పాటు ఇతర శాఖలతో కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాలు కూడా పీఎం డీ డీ కే వై లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు.
శాఖల వారీగా కంపార్ట్‌మెంటలైజేష న్ విధానాన్ని వీడి సమగ్ర దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఉదాహ రణకు వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, సహకార, భూగర్భజల తదితర శాఖలు రైతులకు సంబంధించిన అనేక కార్యక్రమాలను సంయుక్తంగా అమలు చేస్తున్నందున, ఆయా కార్య క్రమాల్లో తమ శాఖ పాత్రను గుర్తించి సంబంధిత సూచికల్లో నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో నోడల్ అధికారి సాయిబాబా, డీఆర్డీవో వెంకట్ రాములు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, సీ పీ వో ఖాఫా వాహన్, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 22ఏ నిబంధనలతో రైతులు, ప్లాట్ల యజమానులకు రిజిస్ట్రేషన్ ఇబ్బందులు

గద్వాల, ఆగస్టు 27
(వుదయం బ్యూరో)



భూముల రీసర్వే, భూభారతి రికార్డుల పరిశీలనలో భాగంగా 22ఏ కింద నమోదైన భూముల వివరాలను అధి కారులు పునఃపరిశీలిస్తున్న నేపథ్యంలో రైతులు, ప్లాట్ల యజమానులు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నట్లు ఆందోళన వ్యక్త మవుతోంది. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర భూములు, ఇప్ప టికే ప్లాట్లుగా మారిన భూములు 22ఏ జాబితాలో ఉండటంతో వాటి క్రయవిక్ర యాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో సమస్య లు తలెత్తుతున్నాయని పలువురు చెబు తున్నారు.భూమి రికార్డుల్లో 22ఏ కింద నమోదు ఉన్నట్లు కనిపిస్తే సంబంధిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగకపోవడం, పాత రికార్డులు-ప్ర స్తుత భూ పరిస్థితులకు మధ్య తేడాలు ఉండటంతో యజమానులు రెవెన్యూ కా ర్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. వ్యవసాయ భూములు కాలక్రమేణా నివాస ప్లాట్లుగా మారిన ప్పటికీ రికార్డుల్లో మార్పులు పూర్తిగా ప్రతిబింబించక పోవడంతో కొనుగోలు దారులు, విక్రయదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తాజాగా 22ఏ కింద నమోదైన వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను సమగ్రంగా పరి శీలించి, పాత మరియు ప్రస్తుత పరిస్థితు ల్లో మార్పులను గుర్తించి సరిచేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి పోర్టల్‌లోని సర్వే నంబర్లు, సబ్‌డివిజన్ వివరాలను పరిశీలించి తాజా పరిస్థితు లను నమోదు చేయాలని సూచించారు. 22ఏ జాబితాలో అనర్హంగా లేదా పొర పాటున నమోదైన భూములను నిబంధ నల ప్రకారం పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రికార్డులను సవరిం చాలని రైతులు, ప్లాట్ల యజమానులు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ సమస్యల కు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూభారతి రికార్డులను పారద ర్శకంగా నవీకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎర్రగడ్డ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..

(వుదయం, హైదరాబాద్)



నేడు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివి జన్‌లో రూ.62.70 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు..ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, పాదచారుల భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులను చేపట్టామన్నారు..జహీరా గుల్షన్ బాగ్‌లో రూ.7 లక్షలతో సీసీ రోడ్డు, ముకేష్ షాప్ ఎదురుగా ఉన్న లేన్‌లో నీటి నిల్వ సమస్యకు పరిష్కారం గా రూ.31 లక్షలతో పైప్‌లైన్, వర్షపు నీటి డ్రైనేజీ వ్యవస్థతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు..అదేవిధం గా ఐఏ కన్వెన్షన్ వద్ద రూ.5 లక్షలతో నూతన సీసీ రోడ్డు, కల్పతరువు వద్ద రూ.19.70 లక్షలతో పాదచారుల సౌకర్యం కోసం ఫుట్‌పాత్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు మాట్లాడుతూ.. నియో జకవర్గంలోని ప్రతి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ను మెరుగుపరిచి, స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు..
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# రోబోటిక్, అడ్వాన్స్డ్ లాప్రోస్కోపిక్ సర్జరీలతో క్లిష్టమైన చికిత్సలు సులభం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి నిపుణులు డాక్టర్ కృష్ణ చౌదరి

నాగర్ కర్నూల్ ఆగస్టు 27
(వుదయం బ్యూరో):



వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గతంలో క్లిష్టంగా భావించిన అనేక ఆపరేషన్లు ఇప్పుడు సులభంగా, సురక్షితంగా చేయడం సాధ్యమవుతోందని సికింద్రా బాద్ యశోద ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట రాలజీ నిపుణులు డాక్టర్ కృష్ణ చౌదరి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ
సాధారణంగా 24 గంటల పాటు సు దీర్ఘంగా సాగే అత్యంత క్లిష్టమైన పేగు సంబంధిత ఆపరేషన్లను సైతం లేటెస్ట్ అడ్వాన్స్డ్ లాప్రోస్కోపిక్ విధానం ద్వారా అత్యంత విజయవంతంగా నిర్వహించ గల సామర్థ్యం యశోద ఆసుపత్రిలో ఉందని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఓపెన్ సర్జరీలకు పట్టే సమయం, అయ్యే రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు ఇప్పుడు ఈ ఆధునిక విధానాలతో గణనీయంగా తగ్గిందని వివరించారు.
కేవలం గ్యాస్ట్రో సమస్యలే కాకుండా కిడ్నీ, అండాశయ (ఓవరీ) సమస్యలు, ఊబకాయం, హెర్నియా, అపెండిక్స్ వంటి అనేక క్లిష్టమైన కేసులకు రోబోటిక్ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ చికిత్స అం దిస్తున్నామన్నారు. రోబోటిక్ సర్జరీలో డాక్టర్ చేతి కదలికలను రోబో మరింత కచ్చితత్వంతో అనుసరిస్తుందని, దీనివ ల్ల సున్నితమైన భాగాల్లో కూడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా ఆపరేషన్ చేయవచ్చని తెలిపారు.
ఈ అధునాతన విధానాల వల్ల రోగులకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరిం చారు. సాంప్రదాయ పద్ధతిలో పెద్ద కోత పెట్టాల్సి ఉండగా, రోబోటిక్, లాప్రోస్కో పిక్ లో కేవలం చిన్న రంధ్రాల ద్వారానే శస్త్రచికిత్స పూర్తవుతుందని, దీనివల్ల నొప్పి తక్కువగా ఉండి, రక్తస్రావం తక్కువై, వేగవంతంగా కోలుకుంటార ని చెప్పారు. ఆపరేషన్ తర్వాత 23 రో జుల్లోనే డిశ్చార్జ్ అయి తమ దైనందిన కార్యకలాపాల్లోకి త్వరగా వెళ్లవచ్చని పేర్కొన్నారు.
అంతేకాకుండా ఈ అత్యాధునిక రోబోటిక్, లాప్రోస్కోపిక్ చికిత్సల కు అన్ని ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల కవరేజ్ వర్తిస్తుందని, కాబట్టి రోగులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రజలు ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్విని యోగం చేసుకుని మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్లు సుదర్శన్ రెడ్డి, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సి ఐ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ డిమాండ్

మల్దకల్, ఆగస్టు 27
(వుదయం కరస్పాండెంట్)




ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని CITU జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని MRO కార్యాల యం ఎదుట స్వీపర్ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి, MRO జ్యోతికి విన తిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తు న్నా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు విడుదల చేయకపోవడం బాధాకరమ న్నారు. నామమాత్రంగా అందే వేతనా లను సైతం నెలల తరబడి పెండింగ్‌లో ఉంచితే కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. వేతనాలు సక్రమంగా చెల్లించకపోయి నా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పాఠశాలల్లో విధులు నిర్వహింపజేస్తు న్నారని తెలిపారు.స్వీపర్ కార్మికులకు వేతనాలు అందించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల చెల్లింపు ల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని, గత విద్యా సంవత్సరానికి సంబంధించిన వేతనాలు కూడా ఇంకా అందలేదని పే ర్కొన్నారు. కార్మికులతో పని చేయించు కుని వేతనాల చెల్లింపులో ప్రభుత్వం అల సత్వం ప్రదర్శిస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతం గా పెరుగుతున్న నేపథ్యంలో స్వీపర్ కా ర్మికుల వేతనాలను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనా లను వెంటనే చెల్లించడంతో పాటు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, స్వీపర్ కార్మికు లకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. వేతనాలను నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు కే. లక్ష్మీ, శంకరమ్మ, సునీత, పా ర్వతమ్మ, సోమేశ్వరీ, జయమ్మ, రావెల మ్మ, గోవిందమ్మ, కే. అంజన్న, తిమ్మప్ప, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ విమర్శలు

ఐజ, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం వెంకటాపురం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మండల శక్తి కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీజేపీ ఐజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాల ను అమలు చేస్తోందని తెలిపారు.
గ్రామపంచాయతీల అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, అంగ న్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, చిన్నారు లకు పౌష్టికాహారం, మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తోందని పేర్కొ న్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై కేంద్ర ప్రభుత్వ పాత్రను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫల మైందని గోపాలకృష్ణ విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నిరుద్యోగ భృతి, రైతులకు సంబంధించిన హామీలు, మహిళలకు నెలకు రూ.2,500 చెల్లింపు వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృ ద్ధిపై ప్రభుత్వం మరింత చొరవ చూపా ల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వా నికి ప్రజలు తగిన సమాధానం చెబుతా రని ఆయన అన్నారు. ఈ సమావేశం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ రాజు, తిమ్మప్ప, జయరాం, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఎస్ వి వెంచర్ యజమాన్యం రూ. 5 లక్షల విరాళం



ఊర్కొండ న్యూస్ 27
వుదయం ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండమం డల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతిఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కోసం ఎస్వీ ఇన్ఫ్రా డెవలపర్స్ యాజమాన్యం1 ఉదారత చాటుకుంది.గురువారం sv ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేతలు గంట వంశీధర్ రెడ్డి, శ్రీధర్ రావు స్వామివారిని దర్శిం చుకున్నారు. అనంతరం దేవాలయం లో రేకుల షెడ్డు నిర్మాణం నిమిత్తం తమ వంతు విరాళంగా రూ. 5 లక్షల రూపాయలను దేవాలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డికి అందజేశా రు.ఈ సందర్భంగా విరాళ దాతలను చైర్మన్ మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త రాజేష్, గ్రామస్తులు శేఖర్ రెడ్డి, అర్చకులు దత్తాత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణ రావు (73) కన్నుమూత

(వుదయం, హైదరాబాద్)



గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యల తో బాధపడుతున్న ఆయన, బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తున్న సినీ ప్రముఖులు కృష్ణా జిల్లా, కురుమ ద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు 1976 లో వచ్చిన అంతులేని కథ సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయిన నారాయణరావు దాదాపు సినిమాలలో పైగా నటించిన నారాయ ణరావు పలు టి.వి.సీరియళ్లలో కూడా నటించారు మద్రాస్ ఫిలిం ఇన్స్టిట్యూట్ లో శిక్షణ తీసుకున్న నారాయణరావు రజనీకాంత్,చిరంజీవి కి నారాయణ రావు మంచి మిత్రులు అంతులేని కథ, ముత్యాల పల్లకి, అంగడి బొమ్మ , చిల కమ్మ చెప్పింది , గ్యాంగ్ లీడర్, హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు దేవాంత కుడు, ఇంటికో రుద్రమ్మ , యముడికి మొగుడు, పెళ్ళినీకు శుభం నాకు సిని మాలను నిర్మించారు .నారాయణరావు మృతి పట్ల సంతాపం తెలిపిన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్నారాయణ రావు చివరి చిత్రం "ఆలోచన".

# వీరంగం సృష్టించిన వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చిన కమిషనర్

నారాయణపేట ఆగస్టు27
(వుదయం ప్రతినిధి)



నారాయణపేటలో మున్సిపల్ కార్యాల యం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుం ది. సమస్యల పరిష్కారం కోరివచ్చిన ఒక వ్యక్తి, అధికారులతో వాగ్వాదానికి దిగ డంతోపాటు కార్యాలయంలో వీరంగం సృష్టించినట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు. గురువా రంఉదయం సుమారు 11 గంటల సమయంలో 4వ వార్డుకు చెందిన చరణ్ అనే స్థానికుడు మున్సిపల్ కా ర్యాలయానికి వచ్చి నీటి సరఫరా సరిగ్గా లేదంటూ ఫిర్యాదు ఇచ్చాడని కమిషనర్ శంకర్ నాయక్ వెల్లడించారు. వెంటనే స్పందించిన అధికారులు ఏఈ వాటర్ సూపర్‌వైజర్‌కు ఫోన్ చేసి సమస్యను పరిశీలించాలని ఆదేశించారు. రేపు చూస్తామని చెప్పినా వినకుండా సదరు వ్యక్తి అక్కడే ఆందోళనకు దిగాడు. అనంతరం మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఆయన రెండోసారి కార్యాలయానికి వచ్చి నీటి సమస్యతో పాటు, తమ ఏరియాలో గుంతలు పడ్డాయని, వెంటనే మొరమ్ వేయాలని పట్టుబట్టాడని తెలిపారు. ఇందిరమ్మ వీసీ సమావేశం జరుగుతున్న సమయం లోనూ సమావేశానికి ఆటంకం కలిగిం చేలా ఇష్టానుసారంగా మాట్లాడాడని పేర్కొన్నారు.ఎన్నిసార్లు సర్దిచెప్పినప్ప టికీ వినిపించుకోకుండా అధికారులను ఇబ్బంది పెట్టడంతో, చివరికి మున్సిపల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అం దించామని కమిషనర్ శంకర్ నాయక్ స్పష్టం చేశారు. పోలీసులు రాకముందే సదరు వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోగా, అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు విచారణ చేపట్టారని ఆయన వివరించారు.

# పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ హోటళ్ల తనిఖీలు – జరిమానాలు విధింపు
* మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు
* పరిశుభ్రత లోపించిన హోటళ్లకు జరిమానా విధించిన శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్

సిద్దిపేట, ఆగస్టు 27
(వుదయం బ్యూరో)

సిద్దిపేట పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హోటళ్ల యజమా నులు పరిశుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం గా వ్యవహరించకూడదని, నిబంధన లు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ హెచ్చరిం చారు. మున్సిపల్ కమిషనర్ మల్లికా ర్జున్ ఆదేశాల మేరకు గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు హోటళ్లపై శానిటేషన్ సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగం గా పలు హోటళ్ల వం టశాలలు, ఆహార పదార్థాల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశు భ్రత పాటించని, నాణ్యతా ప్రమాణాలు ఉల్లంఘించిన పలు హోటళ్ల యాజమా న్యాలకు అక్కడికక్కడే జరిమానాలు (ఫైన్) విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వినియోగదారులకు శుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని, హోటల్ పరి సరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశు భ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జరి మానాతో పాటు హోటళ్ల సీజ్‌కు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ శాని టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించడం లేదు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిండ ప్రదానం చేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**కామారెడ్డి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):-**

స్వయంగా ముఖ్యమంత్రి విచ్చేసి హామీ ఇచ్చి, రివ్యూ నిర్వహించి ఏడాది గడుస్తున్న కామారెడ్డి పట్టణంలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పునరుద్ధరించడం లేదని నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దీన్ లు గురువారం రోడ్డుపై పిండ ప్రదానం చేశారు. అనంతరం రోడ్డు దెబ్బతిన్న ప్రదేశంలో రోడ్డుపై బైఠాయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ, స్వయాన ముఖ్యమంత్రి వచ్చి దెబ్బతిన్న రోడ్డును పరిశీలించి, రివ్యూ నిర్వహించిన శూన్యమేనని అన్నారు. కేసీఆర్ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఆరు వరుసల రహదారి, డివైడర్ పనులను చేపిస్తే గత ఏడాది వర్షాకాలంలో ఒకేరోజు 40 సెంటీమీటర్ల వర్షం కురవడంతో దెబ్బతిన్న డివైడర్లను, రహదారి పనులను ఏడాది గడుస్తున్న చేసిందేమీ లేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి సంఘటన స్థలాన్ని పరిశీలించి రివ్యూ మీటింగ్ నిర్వహించి తక్షణమే పనులు చేస్తామని హామీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి అలసత్వానికి నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిండ ప్రదానం చేయడం జరిగిందని తెలిపారు. దెబ్బతిన్న రోడ్డు పనులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించకపోతే రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లు కూల్చిన డివైడర్ లకు మరమత్తు పనులను చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు వెంబడి నడుస్తూ వర్షాలకు దెబ్బతిన్న డివైడర్లు రోడ్డు ను పరిశీలించి ముఖ్యమంత్రి కి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ అరికల ప్రభాకర్ యాదవ్, హాఫిజ్, కుంభాల రవి,



లక్ష్మణ్, శ్రీనివాస్, గెరిగంటి లక్ష్మీనారాయణ, నాయకులు కాసర్ల స్వామి, బలవంతరావు, పోలీస్ కృష్ణాజీరావు, జూకంటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు పరిశీలించుకుని, తప్పులుంటే సరిచేసుకోవాలి

**డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్**

**నిజాంసాగర్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముసాయిదా జాబితాలో పేరు పరిశీలించుకుని తప్పులు ఉంటే సవరించుకోవాలని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. గురువారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజేపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రత్యేక సమగ్ర సవరణ తదుపరి ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోయినా, నమోదైన వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా సంబంధిత బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు, అభ్యంతరాలు సమర్పించుకోవాలని కోరారు. దరఖాస్తు–6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, దరఖాస్తు–7 ద్వారా మరణించిన లేదా నకిలీ ఓటర్లపై అభ్యంతరాలు వ్యక్తం చేయవచ్చని, దరఖాస్తు–8 ద్వారా చిరునామా, మొబైల్ నంబర్ తదితర వివరాలను సవరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరిస్తారని, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యతతో కూడిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు స్వయంగా పరిశీలించుకోవాలని ఏలే మల్లికార్జున్ అన్నారు. జాబితాలో అనర్హులు, మరణించిన వారి పేర్లు లేదా ఇతర లోపాలు గుర్తిస్తే అధికారుల దృష్టికి తీసుకువచ్చి సవరణ ప్రక్రియలో సహకరించాలని కోరారు. విచారణ సమయంలో బూత్ స్థాయి ఏజెంట్లు, సమూహ బాధ్యులు, సర్పంచ్‌లు, గ్రామ సీనియర్ నాయకులు, మండల నాయకులు ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ

గ్రామసభలో గ్రామ సర్పంచ్ ఏలే సుగుణమ్మ, ఉపసర్పంచ్ అనీస్ పటేల్, పంచాయతీ కార్యదర్శి భీమ్‌రావు, వార్డు సభ్యులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సమూహ బాధ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ గ్రామ సంస్థ సహాయకులు, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడాకారిణులను ప్రోత్సహించడమే లక్ష్యం



**బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి**

**నాగిరెడ్డిపేట్, వుదయం:**

మండలంలోని బొల్లారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన మీరాతాయి అసోసియేషన్ తరఫున క్రీడా దుస్తులను బహుకరించినట్లు బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కరాటే వంటి క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందుతాయని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారిణులను ప్రోత్సహించడంతో పాటు వారికి అవసరమైన సహకారం అందించేందుకు మీరాతాయి అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, కరాటే కోచ్ మంగలి యాదగిరి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సాయిలు, శేఖర్, సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిల రక్షా బంధన్ కార్యక్రమం

**పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

**కామారెడ్డి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):-**



రాఖీ పౌర్ణమి నేపథ్యంలో బ్రహ్మ కుమారిల ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. అన్న చెల్లెళ్ళ ఆప్యాయత కి నిర్వచనంగా నిర్వహించే రక్షా బంధన్ లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిలు అడిషనల్ కలెక్టర్ గిరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, కమిషనర్ పర్వతాలు కి రాఖీ కట్టి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారి సేవా కేంద్రం నిర్వాహకురాలు జయ దేవి, బ్రహ్మ కుమారిలు గంగ, అనిల్, ఇతర బ్రహ్మకుమారిలు, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా పర్యవేక్షణ..

**ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో శ్రీకాంత్‌రెడ్డి దూకుడు**

**ఆదిలాబాద్, ఆగస్టు 27 :**



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతలను ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్షేత్రస్థాయిలో తనదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యమంత్రి, టీపీసీసీ నేతల దిశానిర్దేశాలకు అనుగుణంగా అర్హులైన ఓటర్లు ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ.. ఆదిలాబాద్, తాంసి, తలమడుగు, మావల, సాత్నాల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

SIR ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి శ్రీకాంత్‌రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. ఎంత దూరంలో ఉన్న గ్రామమైనా నిర్ణీత సమయానికి చేరుకుని ఓటర్లను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా.. ఓటర్ల సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న తీరు పార్టీ కార్యకర్తలను ఆకట్టుకుంటోంది.

**అధికారులతో సమన్వయం.. కార్యకర్తలకు భరోసా**

SIR ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నారు. సమావేశాల్లో ఆయన మాట్లాడుతున్న తీరు, సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో చర్చిస్తున్న విధానం బాధ్యత పట్ల ఆయనకున్న శ్రద్ధను స్పష్టం చేస్తోందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటం, ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయడం, అవసరమైన చోట అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం వంటి అంశాలపై శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

**రేవంత్ దిశానిర్దేశం.. క్షేత్రస్థాయిలో అమలు**

SIR ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలకు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఆ దిశానిర్దేశాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే విషయంలో శ్రీకాంత్‌రెడ్డి చురుకుదనం చూపుతున్నారనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్న అవగాహనతో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ఓటర్లకు భరోసా కల్పించడం, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం ద్వారా SIR ప్రక్రియలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలతో ఆయన ఏర్పరుచుకుంటున్న సాన్నిహిత్యం పార్టీకి క్షేత్రస్థాయిలో మరింత బలం చేకూరుస్తోందని కార్యకర్తలు భావిస్తున్నారు.

**ప్రజలతో మమేకం.. పార్టీకి ప్లస్**

బాధ్యతలు తీసుకున్న తర్వాత కార్యాలయాలకే పరిమితం కాకుండా నేరుగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను కలుస్తుండటం శ్రీకాంత్‌రెడ్డి పనితీరులో ప్రత్యేకతగా నిలుస్తోంది. సమస్య ఉన్న చోటుకు స్వయంగా వెళ్లడం.. ఎంత దూరమైనా సమయానికి చేరుకోవడం.. ఓటర్ల సమస్యలను ఓర్పుతో వినడం.. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల్లో సానుకూలతను సంపాదించుకుంటున్నారు. ఇదే సమయంలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సూచనలు, సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. దీంతో పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, ప్రజలతో పార్టీకి ఉన్న అనుబంధాన్ని బలోపేతం చేసే నాయకత్వంగా శ్రీకాంత్‌రెడ్డి పనితీరు కనిపిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. SIR ప్రక్రియలో ఆయన చూపుతున్న చొరవ, సమయపాలన, ఓర్పు, అధికారులతో సమన్వయం, ప్రజలతో మమేకమవుతున్న తీరు ప్రస్తుతం ఆదిలాబాద్ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అప్పగించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ.. ఓటు హక్కు పరిరక్షణతో పాటు పార్టీ బలోపేతానికి శ్రీకాంత్‌రెడ్డి చేస్తున్న కృషి స్పష్టంగా కనిపిస్తోందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష రక్షా బంధన్




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 27:**

పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్, వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "వృక్ష రక్షా బంధన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల ఆవరణలోని చెట్లకు రక్షా బంధనాలు కట్టి, "వృక్షాలను కాపాడుదాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశాన్ని అందించారు.

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓజా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా దత్తత తీసుకొని వృక్ష సంపదను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. చెట్లు మనకు ఆక్సిజన్, నీడ, ఆహారం, ఔషధాలు అందించడంతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి మాట్లాడుతూ చెట్లను కేవలం నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వృక్షాలను సోదరులుగా భావించి వాటి రక్షణకు ప్రతిజ్ఞ చేయడం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనరసింహం మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలోని పాత వృక్షాలను సంరక్షించడంతో పాటు కొత్త మొక్కలను నాటి వాటి పెరుగుదలకు బాధ్యత వహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్ధన్, అధ్యాపకులు రాజేశ్వర్, దత్తాత్రేయ, వెంకటేశం, నర్సింగరావు, మల్లికార్జున్, సత్యనారాయణ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లు భవనాల శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 27**



హైదరాబాద్–విజయవాడ NH-65పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు చేపట్టిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. NH-65పై గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిట్యాల ఫ్లై ఓవర్‌ను ఈ దసరా నాటికి, మిగిలిన ఫ్లై ఓవర్లను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి, సంక్రాంతి నాటికి వాహన రాకపోకలకు అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రహదారులపై రెయిలింగ్‌లు, హైమాస్ట్ లైట్లు, ఇతర రోడ్ సేఫ్టీ చర్యలను పటిష్టం చేయాలని NHAI అధికారులకు సూచించారు. మూగజీవాలు రహదారిపైకి రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలను శాశ్వతంగా నివారించాలంటే NH-65ను 6+2 లేన్‌లుగా విస్తరించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని పలుమార్లు కలిశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే తమ ధ్యేయమని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి బేషజాలకు తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో కలిసి మరోసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని, అవసరమైతే ప్రధానమంత్రి గారిని కలిసి NH-65 విస్తరణతో పాటు ఇతర NHAI ప్రాజెక్టులను వేగంగా చేపట్టాలని కోరుతామని తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, సహకార సంఘం చైర్మెన్ కు ఘన సన్మానం

**దండేపల్లి: ఆగష్టు 27 (వుదయం విలేకరి)**



ఇటివల లక్షెట్టిపేట మార్కెట్ కమిటి చైర్మన్ గా నియమితులైన అక్కల వెంకటేశ్వర్లు,నెల్కివెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ గా నియమితులైన ముత్యాల శ్రీనివాస్ లను రేషన్ డీలర్ల సంఘం అధ్వర్యంలో గురువారం దండేపల్లి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మోటపల్కుల సత్తయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు మీ వంతుగా సహాయ సహకారాలు అందించాలని వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్,ప్రధాన కార్యదర్శి నక్క తిరుపతి, నాయకులు జాబు లింగన్న, ముత్తె మల్లేష్,ప్రభాకర్, చంద్రయ్య,లచ్చన్న పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి భవనంకు స్థలం విరాళం



**అనంతగిరి ఆగస్టు 28 వుదయం**

మండల పరిధిలోని మొగలాయికోట గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ భవన నిర్మాణానికి స్థలం లేక ఇబ్బంది ఏర్పడిన సమయంలో సింగారెడ్డి చిన్న వెంకటరెడ్డి కుమారులు బుచ్చిరెడ్డి, భద్రారెడ్డి ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించారు . గ్రామానికి మంజూరైన స్వయం సహాయక సంఘం భవనం నిర్మాణానికి ప్రభుత్వ స్థలం అందుబాటులో లేక నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న బుచ్చిరెడ్డి, భద్రారెడ్డిలు తమ తండ్రి సింగారెడ్డి చిన్న వెంకటరెడ్డి జ్ఞాపకార్థం సుమారు 120 గజాల స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం దానం చేశారు. ఈ స్థలాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శికి, ఉపసర్పంచ్ సమక్షంలో అధికారికంగా అందజేశారు. తండ్రి జ్ఞాపకాలను గ్రామ అభివృద్ధితో ముడిపెట్టి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మంచి కార్యానికి స్థలాన్ని దానం చేయడం అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు. మంజూరైన భవన నిర్మాణానికి అడ్డంకి తొలగడంతో గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున బుచ్చిరెడ్డి, భద్రారెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సింగారెడ్డి చిన్న వెంకటరెడ్డి మనవాళ్లు కిరణ్‌కుమార్‌రెడ్డి మరియు డాక్టర్ రోహిత్ రెడ్డి కి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సొంత స్థలాన్ని గ్రామం కోసం దానం చేయడం.. నిజమైన గ్రామాభివృద్ధికి నిదర్శనం అంటూ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## 'సర్' పై అవగాహన వార్డు సభ

**కామారెడ్డి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):-**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 35వ వార్డులో SIR ప్రక్రియపై గురువారం వార్డు సభ నిర్వహించారు. వార్డులోని జై గురుదత్త ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఓటర్ జాబితా చదివి వినిపించారు. ఓటర్లకు పలు అనుమానాలపై అవగాహన కల్పించారు. జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు ఓటర్లకు పలు విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మల్లికార్జున్, వార్డు ఆఫీసర్ రాజు, కౌన్సిలర్ బోజన్న గారి వినోద రాజుపాటిల్ , బిఎల్ఓలు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో వార్డు సభలు

**లక్షెట్టిపేట, ఆగస్టు 27 (వుదయం న్యూస్):**

మున్సిపాలిటీలో వార్డుల్లో గురువారం వార్డు సభలు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి తప్పులు ఉంటే సరిచేయించుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. మున్సిపాలిటీలో ని 13వ వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ తైసీన్ హాజీ, బి ఎల్ ఓ మధుకర్, సయ్యద్ హాఫీజ్, సాబీర్, లాగిశెట్టి వెంకటస్వామి, బిలాల్, ఇక్బాల్, మోహన్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**దండేపల్లి: ఆగష్టు 27 (వుదయం విలేకరి)**

దండేపల్లి మండలం వెల్గనూరు ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ నీవు నాకు రక్ష నేను నీకు రక్ష ఇద్దరం కలిసి దేశానికి రక్ష అంటూ చెప్పుకుంటూ రాఖీలు కట్టుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లొత్తొర్రె గ్రామంలో వైద్య శిబిరం

**జన్నారం,ఆగస్ట్ 27 (వుదయం విలేఖరి)**

జన్నారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమా శ్రీ ఆదేశానుసారం లొత్తొర్రె గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామస్తులకు రాపిడ్ టెస్టులు మరియు రక్తపోటు పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు.అనంతరం డ్రై డే కార్యక్రమం నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు పోచయ్య, కమలాకర్,ఏఎన్ఎం ప్రియాంక,ఆశా కార్యకర్త లీల,అంగన్వాడీ టీచర్ కవిత,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల ఒక చోట - తరగతులు మరొక చోట



- **అసంపూర్తిగా పాఠశాల భవనం**
- **ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు**

**అనంతగిరి ఆగస్టు 28 వుదయం**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో కొన్నేళ్ల క్రితం ప్రారంభించిన నూతన తరగతి గదుల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం పాఠశాల సాంఘిక సంక్షేమ ఎస్టీ హాస్టల్‌లో కొనసాగుతుండటంతో సరైన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రారంభించిన నూతన భవన నిర్మాణ పనులు స్లాబులు, గోడల దశలోనే నిలిచిపోయి ఏళ్లుగా ముందుకు సాగడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు...

**లక్షల నిధులు ఖర్చయినా.. భవనం ఎందుకు పూర్తికావడం లేదు?**

ప్రభుత్వ నిధులతో కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టినా, అసంపూర్తిగా వదిలేయడంతో భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు అందుబాటులోకి వచ్చి, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాబోధన జరిగే అవకాశం ఉండేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇప్పటికే ఖర్చు చేసిన ప్రభుత్వ నిధులు నిరుపయోగంగా మారే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు అంటున్నారు.ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల భవనాన్ని పరిశీలించి, పెండింగ్ పనులకు అవసరమైన నిధులు కేటాయించి నూతన తరగతి గదుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## విద్యార్థుల దుస్తుల కుట్టు పనులపై ఎంఈఓ పరిశీలన

**నాగిరెడ్డిపేట్,వుదయం**



స్థానికంగా మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థుల దుస్తుల తయారీ పనులను ఎంఈఓ వెంకట్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఐకేపీ ఏపీఎం దత్తుతో కలిసి దుస్తుల కుట్టు కేంద్రాలను సందర్శించిన ఆయన తయారీ పనుల నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా దుస్తుల తయారీలో ఉపయోగిస్తున్న వస్త్రం నాణ్యత, కుట్టు పనితీరు, కొలతలు, ఫినిషింగ్ తదితర అంశాలను ఎంఈఓ పరిశీలించారు. విద్యార్థుల దుస్తుల కుట్టు పనుల్లో కొలతలు, కుట్టు నాణ్యత, ఫినిషింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహిళా సభ్యులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందించడం ద్వారా కుట్టు కేంద్రాలకు మరింత మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ అకౌంటెంట్ రాజు, సీఆర్‌పీ రాజు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై గ్రామసభ

**అనంతగిరి ఆగస్టు 28**



మండలంలోని అమీనాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఓటర్ల జాబితా సవరణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ గోపతి కవిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి నోటీసులు అందుకున్న వారు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ సుభాని మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు.వివిధ కారణాలతో ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన ఆధారాలతో సంబంధిత బూత్ స్థాయి అధికారిని సంప్రదిస్తే ఓటు హక్కు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఎవరి ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ వెంటనే ప్రకటించాలి

**జిల్లా అధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి డిమాండ్**

**జన్నారం,ఆగస్ట్ 27 (వుదయం విలేఖరి)**



జన్నారం మండల కేంద్రంలో జరిగిన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో రెడ్ల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా రెడ్డి కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలని సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే రెడ్డి సామాజికవర్గంలో ఉన్న పేద రెడ్లకు ఉపాధి, ఆర్థికంగా మరియు వ్యవసాయ రంగంలో ఆదుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం,ముఖ్యమంత్రి వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని పేద రెడ్డి కులస్తులందరికీ న్యాయం జరుగుతుందని, ప్రతి రెడ్డి కులస్తుడు అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఏనుగు సుభాష్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సామ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**దండేపల్లి: ఆగష్టు 27 (వుదయం విలేకరి)**



లయన్స్ క్లబ్ దండేపల్లి ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు 25 మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని రక్షించాలని అన్నారు పర్యావరణం కాపాడుకోకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొండు రామన్న,కార్యదర్శి కర్నే నరేందర్,కోశాధికారి పోలంపల్లి రామరాజు,జోన్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్,అన్నం సత్యనారాయణ,కొండు జనార్ధన్, బొలిశెట్టి రాజన్న, గడ్డం రాంచందర్, కుంచె కిషన్,పోలంపల్లి శ్రీనివాస్, ముత్తినేని రమేష్, ఎనగందుల సత్యం, మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# బేగంపేట్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**అక్బర్ పేట-భూంపల్లి, ఆగస్టు 27, వుదయం:**
మండలంలోని బేగంపేట్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెల మధ్య ప్రేమ, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖి పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, పాఠశాలలో రాఖీలు కట్టించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సోదర భావాన్ని పెంపొందించేలా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను (యూనిఫామ్స్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ సిద్ధి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, వార్డు మెంబర్ ముత్యం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, స్వామి, చైర్మన్ కమల, మహిళా మండల అధ్యక్షులు కవిత, పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మిరుదొడ్డి, ఆగస్టు 27, వుదయం:**
మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలతో పాటు అల్వాల గ్రామంలోని భాగ్యలక్ష్మి విద్యాలయంలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సోదర, సోదరీ భావంతో సంప్రదాయబద్ధంగా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ పండుగ విశిష్టతను చాటిచెప్పారు. విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి పరస్పరం ఆప్యాయతను పంచుకున్నారు. "నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష.. మనమిద్దరం ఈ దేశానికే రక్ష" అనే సందేశంతో దేశభక్తి, సోదర భావం, పరస్పర రక్షణకు ప్రతీకగా ఈ వేడుకను నిర్వహించారు. రక్షాబంధన్ కేవలం అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, మానవతా విలువలు, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పండుగ అని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అందే సర్పంచ్ యాదగిరి, ప్రిన్సిపాల్ నరసయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే బంధాలు, బంధుత్వాలు, కుటుంబ విలువలు, సోదరభావం, దేశభక్తి వంటి సత్ప్రవర్తనా విలువలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, విలువలను పరిచయం చేస్తూ వారిని బాధ్యతాయుతమైన, క్రమశిక్షణ కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాఖీలు కట్టుకునే కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్షాబంధన్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, శ్రీదేవి, ఇర్ఫానా, సులోచన, ఫైవ్, మీనా, లావణ్య, భాగ్యలక్ష్మి, నవనీత, భాగ్యశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మాటలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



*** బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన 22 మంది నాయకుల చేరిక**

**దౌల్తాబాద్, ఆగస్టు 27 (వుదయం):**
మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన 22 మంది నాయకులు దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నాయకులు పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పర్స రాజు (బీజేపీ), కమ్మరి స్వామి (బీజేపీ), గడ్డమీద సామి గౌడ్ (బీఆర్ఎస్), బుచ్చంగారి స్వామి గౌడ్ (బీఆర్ఎస్), కొలుపుల రాజు, గొల్ల యాదగిరి, దప్పు బోర్రోళ్ల రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామి, తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, మాచినపల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ అన్నారెడ్డి సంపత్‌రెడ్డి, పడాల మల్లేశం, దాకోల్ల ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు భద్రయ్య, జనగామ మల్లారెడ్డి, ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత



**చైర్మన్ తీగల సునేంద్ర కుమార్**
**23వ వార్డులో SIRపై అవగాహన సమావేశం, యువత ఓటరుగా నమోదు కావాలని పిలుపు**

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరుగా ఉన్న వారు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. చిరునామా మార్పు, వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై BLOలు, BLAలు, ప్రజలతో చర్చించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటమే SIR ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకుని తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. ఓటు హక్కు కీలకమని, ప్రతి అర్హుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సమాజ రక్షకులకు 'రాఖీ' గౌరవం

**అక్షర స్కూల్ విద్యార్థినుల ప్రత్యేక వేడుకలు**
**గ్రామ పంచాయతీ, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రి సిబ్బందికి రాఖీలు కట్టిన విద్యార్థినులు**
**రక్షాబంధన్ విశిష్టతను వివరించిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**

**సిద్దిపేట/జగదేవపూర్, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**
రక్షాబంధన్ పండగను పురస్కరించుకుని జగదేవపూర్‌లోని అక్షర స్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న రక్షకులకు రాఖీలు కట్టి తమ గౌరవాన్ని, మర్యాదను చాటుకున్నారు. ఒక ప్రత్యేకమైన, ఆదర్శవంతమైన ఆలోచనతో బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మరియు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బందికి, శాంతిభద్రతలను పరిరక్షించే పోలీస్ సిబ్బందికి, ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు చూసే వైద్యాధికారులు, హాస్పిటల్ సిబ్బందికి విద్యార్థినులు స్వయంగా రాఖీలు కట్టి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ వేడుకలకు హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను, సోదరభావ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సమాజ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు గౌరవపూర్వకంగా రాఖీ కట్టిన అక్షర స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థినులను ఈ సందర్భంగా సర్పంచ్ మరియు పలువురు అధికారులు





# తిమ్మాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- అర్హులైన లబ్ధిదారులకు కార్డుల అందజేత**
**-సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్**

**వుదయం, దుబ్బాక**
దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ వన్నెల విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, జీపీవో, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ పండారి మోహన్‌రావు ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే బియ్యం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించామని పేర్కొన్నారు. రేషన్ డీలర్ లబ్ధిదారులకు అవసరమైన సమాచారం అందిస్తూ కార్డుల పంపిణీ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వన్నెల విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, జీపీవో, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ పండారి మోహన్‌రావు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ చెంతనే గంజాయి కలకలం.. ముగ్గురు అదుపులో

**షెడ్డులో గంజాయి ప్యాకెట్లు.. ఇతర రాష్ట్రాల కూలీలపై పోలీసుల నజర్ | సరఫరా వెనుక అసలు సూత్రధారులెవరు?**

**గద్వాల ఆగస్టు 27 (వుదయం కరస్పాండెంట్)**
జిల్లా కేంద్రంలో గంజాయి వ్యవహారం ఒక్కసారిగా కలకలం రేపింది. ఏకంగా జిల్లా కలెక్టరేట్ సమీపంలోని ఓ షెడ్డులో గంజాయి ఉన్నట్లు సమాచారం అందడంతో గద్వాల టౌన్ పోలీసులు బుధవారం రాత్రి రంగంలోకి దిగారు. ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. వారి వద్ద కొంతమేర గంజాయి ప్యాకెట్లు లభించినట్లు తెలుస్తోంది. కూలీల ముసుగులో గంజాయి రవాణా? పట్టుబడిన ముగ్గురూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారిగా, ఉపాధి కోసం గద్వాలకు వచ్చి కూలీ పనులు చేసుకుంటున్నట్లు సమాచారం. అయితే కూలీ పనుల కోసం వచ్చిన వారి వద్ద గంజాయి ప్యాకెట్లు ఎలా వచ్చాయన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. వ్యక్తిగత వినియోగానికే తెచ్చుకున్నారా? లేక గంజాయి సరఫరా చేసే క్రమంలో భాగంగా తీసుకొచ్చారా? అన్న దానిపై పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సరఫరాదారులు ఎవరు?'పట్టుబడిన వారితోనే వ్యవహారం ముగుస్తుందా? లేక దీని వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉందా? అన్న కోణంలో దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం. గంజాయి ఎక్కడి నుంచి గద్వాలకు చేరుతోంది.. ఎవరికి సరఫరా అవుతోంది.. స్థానికంగా ఎవరెవరి ప్రమేయం ఉంది.. అనే అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విడిపించేందుకు 'పెద్దల' ప్రయత్నం? ఇదిలా ఉండగా.. పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురిని విడిపించేందుకు ఓ జిల్లా నాయకుడు ప్రయత్నిస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై అధికారికంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు. అయితే గంజాయి కేసులో పట్టుబడిన వారిని విడిపించేందుకు రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ప్రచారం చర్చనీయాంశంగా మారింది. కలెక్టరేట్ సమీపంలోనే గంజాయి వ్యవహారం వెలుగుచూడటం.. దాని వెనుక ఉన్న సరఫరా మార్గాలపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో పోలీసుల తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. దర్యాప్తు పూర్తయితే ఈ వ్యవహారంలో అసలు పాత్రధారులు ఎవరన్నది తేలే అవకాశం ఉంది.



# కాపర్, అల్యూమినియం వైర్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్

**రిమాండ్‌కు తరలించిన కోహెడ పోలీసులు**
**పోలీసులను అభినందించిన హుస్నాబాద్ ఏసీపీ**

**కోహెడ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి )**
కోహెడ మండల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు, రైతుల వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కాపర్, అల్యూమినియం వైర్లను దొంగతనం చేస్తున్న ఇద్దరు నిందితులను కోహెడ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కోహెడ మండల శివారులోని వెంకటేశ్వరపల్లి, ఆరేపల్లి, బస్వాపూర్ గ్రామాల పరిసరాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్, అల్యూమినియం వైర్లను అపహరించడంతో పాటు తంగళ్లపల్లి గ్రామ శివారులో రైతుల వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కరెంట్ మోటార్ వైర్లను కూడా దొంగిలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన లోకిని మహేష్ అలియాస్ లడ్డూ (29), హన్మకొండ గోకుల్ నగర్‌కు చెందిన దేవర రాజశేఖర్ అలియాస్ శేఖర్ (33) దొంగిలించిన కాపర్ వైర్లను ప్యాసింజర్ ఆటోలో తరలిస్తుండగా సముద్రాల గ్రామం ఎక్స్‌రోడ్డు వద్ద కోహెడ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి TS 03 UA 0774 నంబర్ గల ప్యాసింజర్ ఆటో, కరెంట్ మోటార్ స్టార్టర్ మరియు వైర్లు, సుమారు 10 కిలోల ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్, సుమారు 100 కిలోల అల్యూమినియం వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




ఈ దొంగతనాల కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన హుస్నాబాద్ సీఐ శ్రీధర్, కోహెడ ఎస్ఐ పి.అభిలాష్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ వేణులను హుస్నాబాద్ ఏసీపీ అభినందించారు. దొంగతనాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని, ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**చేర్యాల, ఆగస్టు 27 (వుదయం):**
తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం బైరాన్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. 1948 ఆగస్టు 27న రజాకార్ల దుశ్చర్యలకు బలై ప్రాణత్యాగం చేసిన 125 మంది అమరవీరులకు శిరస్సు వంచి జోహార్లు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిని సన్మానించారు. బైరాన్‌పల్లి పోరాట చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చిన డాక్టర్ చందా రామయ్యను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి ఆధునిక ఆయుధాలు లేకుండానే బైరాన్‌పల్లి ప్రజలు కారం పొడి, కట్టెలు, స్వయంగా తయారు చేసుకున్న మందుగుండుతో నిజాం సైన్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు.



రజాకార్ల దాడులను నాలుగుసార్లు తిప్పికొట్టిన అనంతరం భారీ సంఖ్యలో వచ్చిన సైన్యం గ్రామంపై దాడి చేసి మారణకాండకు పాల్పడిందన్నారు. బైరాన్‌పల్లి పోరాటం ఒక్క గ్రామానికే పరిమితం కాలేదని, మద్దూరు, లింగాపూర్, కూటికల్, బెక్కల్, దుల్మిట్ట తదితర గ్రామాల ప్రజలను రజాకార్ల దాడుల నుంచి రక్షించడంలో బైరాన్‌పల్లి యువకులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గ్రామంలోని బురుజును రక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన బైరాన్‌పల్లి గ్రామాన్ని అధికారికంగా *'వీర బైరాన్‌పల్లి'*గా పేరు మార్చాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఇప్పటికే వినతిపత్రం అందజేశానని తెలిపారు. పేరు మార్పులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి త్వరగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానన్నారు. బైరాన్‌పల్లి అభివృద్ధి పనులను రాబోయే ఆరు నెలల్లో మంజూరు చేయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన బురుజును పునరుద్ధరించి స్మారక చిహ్నంగా అభివృద్ధి చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరినట్లు తెలిపారు. బైరాన్‌పల్లి పోరాట గాథను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పాఠశాల పాఠ్యపుస్తకాల్లో ఈ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అమరవీరుల కుటుంబాలకు తగిన సహాయం, గౌరవం అందేలా పోరాడుతానని హామీ ఇచ్చారు. నేటి యువతకు బైరాన్‌పల్లి చరిత్ర, అమరవీరుల త్యాగాలు తెలియాల్సిన అవసరం ఉందని, నాటి సంఘటనలు కేవలం కథలుగా మిగలకుండా పుస్తకాలు, ఇతర రూపాల్లో భవిష్యత్ తరాలకు అందించాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. బైరాన్‌పల్లి నేల అమరవీరుల త్యాగాలతో పవిత్రమైందని, ఈ ప్రాంతం ప్రతి ఒక్కరిలో పోరాట స్ఫూర్తిని నింపేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు

**టీజీఈజేఏసీ చైర్మన్ నరసింహారెడ్డి**

**నారాయణపేట ఆగస్టు27 (వుదయం ప్రతినిధి)**
దీర్ఘకాలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగుల సహనాన్ని రాష్ట్రప్రభుత్వం పరీక్షించొద్దని నారాయణపేట జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ హితవు పలికారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు పెండింగ్ డిఏల విడుదల నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగానారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగుల పట్ల బాధ్యతాయుతంగా ప్రభుత్వం వ్యవహరించి సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించి ఉద్యోగుల ఆందోళన నివారించాలని కోరారు. జేఏసీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు దామోదర్ ,వై జనార్ధన్ రెడ్డి, శివరాములు, దేవేంద్రప్ప హైమావతి వెంకటస్వామి సూర్యచంద్ర, యశ్వంతులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాకా అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉద్యోగం వచ్చిన తర్వాత మరో 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందిస్తే వృద్ధాప్యంలో సామాజిక భద్రత ను ఇవ్వని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల జీవన ప్రమాణాలను పెంచడానికి వారి పనితనాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఆర్థిక యాతన లేని విధానాలను అమలు చేయడానికి బదులు సమయానికి రావాల్సిన కరువు భత్యం పీఆర్సీ నీ అమలుచేయకుండా ఇబ్బందులకు గుడి చేస్తుందన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ లేక విద్యారంగంలో ఉపాధ్యాయులు పదోన్నతులు పొందలేకపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యాశాఖలోని ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా వ్యవస్థలో భాగమేనని సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత పడాలని అందుకు తగిన విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను



పరిష్కరించాలని కోరారు. సెప్టెంబర్ 30 లోపు సమస్యలు పరిష్కరించకపోతే చలో అసెంబ్లీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక కి అందచేశారు. ఈ కార్యక్రమంలో జేసీకో కన్వీనర్లు రెడ్డప్ప, బాలాజీ, మల్లికార్జున్, హుస్సేనప్ప, వెంకటప్ప, గజలప్ప, బాలరాజ్ ,శంకర్, మాణిక్యప్ప, రమేష్, రాజేందర్ రెడ్డి, లక్ష్మి కాంత్, మోహన్ రావు, ఏ సత్యనారాయణ రెడ్డి, రఘువీర్, హనుమాన్ శేఖర్ లతోపాటు పెద్ద మొత్తంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద వధువుకు పుస్తెమెట్టెల పంపిణీ

**సిద్ధిపేట/తొగుట, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**
సిద్ది పేట జిల్లా తొగుట మండల పరిధిలోని చిన్నముత్యంపేట గ్రామానికి చెందిన తుమ్మల ఛత్రి స్వరూప దంపతుల కుమార్తె శైలజ, సురేందర్‌ల వివాహాన్ని పురస్కరించుకుని వారి కుటుంబానికి ఆర్థిక చేయూత లభించింది. సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు స్వర్ణలత దంపతులు వధువుకు పుస్తెమెట్టెలతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. పేద కుటుంబానికి సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు దంపతులను కొనియాడారు.



# పద్మనాభునిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**వుదయం, దుబ్బాక**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ వేముల అరుణ రాజేశం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో జీపీవో స్వామి, పంచాయతీ కార్యదర్శి కెమ్మసర మల్లేశం, రేషన్ డీలర్, మాజీ సర్పంచ్ కే. పరశురాములు, వార్డు సభ్యురాలు కే. స్వరూప, అంగన్‌వాడీ టీచర్ లావణ్య, ఆశా వర్కర్ శోభ, కే. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డులతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లభించే ప్రయోజనాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కే. శేఖర్‌బాబు, రాజ్, నర్సింలు, రాజమల్లు, కనకయ్య, రాజేశం, లచ్చవ్వ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు భరోసా



**మిరుదొడ్డి, ఆగస్టు 27, వుదయం:**
అక్బర్ పేటభూంపల్లి మండలం మోతే గ్రామంలో సర్పంచ్ మద్ది శ్రీనివాస్ గౌడ్, మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ జిగిరి అమర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్ది శ్రీనివాస్ గౌడ్ , జిగిరి అమర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పథకం పేద ప్రజలకు ఎంతో భరోసానిస్తుందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ఇప్పుడు ప్రభుత్వం న్యాయం చేసిందని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే బియ్యంతో పాటు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేందుకు ఈ కార్డు దోహదపడుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు రేషన్ కార్డు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ లు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు



**కలెక్టర్ హేమంత్ పాటిల్ హామీ**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (TWJF) జిల్లా కమిటీ గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ నెల రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, వార్తా సేకరణలో భద్రత కల్పించాలని, కలెక్టరేట్‌లో ప్రత్యేక మీడియా గది ఏర్పాటు చేయాలని TWJF నాయకులు కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య సదుపాయాలు జర్నలిస్టులకు అందేలా చూడాలని, అధికారిక సమాచారం కోసం అన్ని శాఖలతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరారు. కార్యక్రమంలో TWJF జిల్లా అధ్యక్షుడు ఎ. పరిపూర్ణం, ప్రధాన కార్యదర్శి పి. వెంకటస్వామి, కోశాధికారి బాదం పరమేశ్వర్, నవీన్ హూదేకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండాలి



**గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి**

**తొర్రూరు ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**

అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండాలని, గ్రామ సభలను సద్విని యోగం చేసుకోవాలని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత్కూర్ రవీంద్ర చారి అన్నారు. గురువారం ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ )ప్రక్రియను పారదర్శకంగా, చేపట్టాలని మండలంలోని నాంచారి మడూరు చింతలపల్లి గ్రామాలను జరుగుతున్న గ్రామసభలను గ్రామ సర్పంచ్ బంగారు రమేష్, మండల ముఖ్య నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించాలని మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, శాశ్వతంగా మారిన ఓటర్ల వివరాలు, డబుల్ ఓటర్ల ఎంట్రీ ఎంట్రీగా నమోదైన ఓటర్లు, గైరాజరైన ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు . ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు ఈ గ్రామ సభలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపు పై అభ్యంతరాలు ఉన్నా గ్రామ సభలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి, చింతల పెల్లి ఉపసర్పంచ్ వడ్లకొండ యాకయ్య, ఎడ్ల వెంకటరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కాటం మల్లారెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, వడ్లకొండ ఉపేందర్, కుమార్, చింతలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ఖానాపురం, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బోడ చంద్రులక్ష్మి దంపతుల కుమారుని వివహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులు బోడ వంశీసౌమ్యలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, జిల్లా నాయకుడు ఎర్ర యాకూబు రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండవ ప్రసాదరావు, సర్పంచులు ఎలగందుల రాజు, జాటోత్ వినోద్ కుమార్, పెసరు రాణి, ఎన్ఎస్ యు అధ్యక్షుడు అనిల్ నాయక్, ఉప సర్పంచులు కొనుకటి రాజు, ఆరె సంపత్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురు కుమారస్వామి, నవీన్, మోహన్, నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించి, సెలవు ప్రకటించాలి

**48వ డివిజన్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు లౌడ్యా రవి నాయక్**

**కాజిపేట్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి ):**



సంత్ సేవలాల్ సంఘం 48వ డివిజన్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు లౌడ్యా రవి నాయక్ ఆధ్వర్యంలో 9 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య పండుగ 'తీజ్ ఉత్సవాలు' గురువారం ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలకు బంజారా సోదరీ సోదరీమణులు, నిరుపేద ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లౌడ్యా రవి నాయక్ మాట్లాడుతూ... బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ ఉత్సవాలను గిరిజనులు ఏకతాటిపైకి వచ్చి తెలంగాణ అంతటా ఒక్కటిగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**
- **నాన్ కెడస్ట్రాల్ రిసర్వే ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన**

**రాయికల్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

రాయికల్ మండలంలోని ఉప్పు మడుగ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే ఎంజాయ్మెంట్ రీ సర్వే పనులను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు రైతులు గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున సర్వేయర్ లు రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ నూతన కార్యవర్గ ఏర్పాటు



**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ వైద్యుల సమావేశం సీనియర్ వైద్యులు డాక్టర్ వై అనూప్ రావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఎన్నికలు నిర్వహించగా నూతన అధ్యక్షులుగా డాక్టర్ వేముల రవి కిరణ్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పసునూరి మనోజ్ కుమార్ కోశాధికారికా డాక్టర్ ముక్క ఇంద్రనీల్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ రమేష్ సహాయ కార్యదర్శిగా డాక్టర్ ఒడ్నాల నరేష్ నువ్వు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో డాక్టర్ గండ్ర దిలీప్ రావు డాక్టర్ మహదేవ్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ శంకర్ డాక్టర్ రేగొండ రాజేష్ డాక్టర్ కటుకం జగదీశ్వర్ డాక్టర్ గండ్ర రమేష్ డాక్టర్ సంపత్ డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు ఇటు ఎన్నికల్లో గెలిచిన డాక్టర్లను పలువురు వైద్యులు పట్టణ ప్రముఖులు తదితరులు అభినందించారు

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఖానాపురం, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బంజారా సోదరీమణులకూ అత్యంత ఇష్టమైన తీజ్ పండుగ ఉత్సవాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని బంజారా సోదరీమణులతో కలిసి బంజారా నృత్యాలు కోలాటం వెయడంతో బంజారా సోదరీమణులు తండా వాసులు నాయకులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బంజారా సోదరిమలను ఉద్దేశించి మాట్లాడుతూ బంజారా సోదరీమణులు తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలుపుతూ, బంజారా సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సర్పంచ్ మూడు దేవేందర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, జిల్లా నాయకుడు ఎర్ర యాకూబురెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు, ఉప సర్పంచులు గూగులోత్ మమతారాజు, ఆరే సంపత్ కుమార్, ఎన్ఎస్ యు అధ్యక్షుడు అనిల్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు కల్పనకు సన్మానం

**తొర్రూరు ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యురాలు పంజా కల్పనను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు గురువారం ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కల్పన కృషి చేయాలని ఆకాంక్షించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు. కల్పన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాటోత్ సురేష్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**తొర్రూరు ఆగస్టు 27( వుదయం ప్రతినిధి):**



సోదరీసోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని గురువారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. అన్నా, చెల్లెళ్ళ మధ్య ఉన్న అనుబంధాలకు సూచకంగా రాఖీ పండుగ సందర్భంగా వినూత్నంగా పట్టణంలోని ప్రాథమిక పాఠశాల(ఆడి బడి)లో మనం చెట్లకు రక్ష- చెట్లు మనకు రక్ష అంటూ వృక్షాలకు రాఖీలు కట్టి వినూత్న రీతిలో రాఖీ పండుగ నిర్వహించారు. వినూత్నంగా రక్షాబంధన్ మహోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి స్వయంగా రాఖీలను తయారు చేసుకొని "వృక్షో రక్షతి రక్షితః" అంటూ పాఠశాలలో చెట్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. హెచ్ఎం శారద దేవి, ఉపాధ్యాయులు ఎస్కే దర్గా హుస్సేన్, జి రేణుక, ఎం మమత, ఎం పల్లవి తదితరులు పాల్గొన్నారు. సిద్ధార్థ పాఠశాలలో.... పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి ఆత్మీయ బంధాన్ని తెలియజేశారు.

## విద్యార్థులకు నోటుబుక్కు, బ్యాగులు, షూస్ పంపిణీ

**ఇన్చార్జి ప్రిన్సిపల్ రాగి రవి కుమార్**

**ఖానాపురం, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం నుండి మంజూరైన నోటుబుక్కు, బ్యాగులు, షూస్ ను వరంగల్ డిఐఈఓ శ్రీధర్ సుమన్ పంపిణీ చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ రాగి రవికుమార్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలోని మెగా హరితహారం కార్యక్రమంలొ భాగంగా కళాశాల ఆవరణలోని విద్యార్థులతో అధ్యాపకులతో కలిసి మొక్కలను నాటారు, విద్యార్థులు గతంలో నాటిన మొక్కలకు రాఖీలు కట్టి వృక్షా రక్షాబంధన్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉదేశించి డిఐఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే వసతులను విద్యార్థులు వినియోగించుకోని ప్రభుత్వ కళాశాలలకు మంచి ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకులు సుధీర్ కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పరాచకపు సదానందం, కళాశాల అధ్యాపకులు శోభ, విజయ్ కుమార్, తిరుపతమ్మ, రమాదేవి, సంజీవ, రాజేష్, కేశవరెడ్డి, అనిల్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాయక వేలమ ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



- **జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
- **తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు**
- **ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**జగిత్యాల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో పద్మనాయక వెలమ ఏ సి కన్వెన్షన్ ను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ వెలమ సంఘంలో పేద మధ్యతరగతి మెరిట్ విద్యార్థుల విద్య అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు విద్య తోనే సామాజిక ఆర్థిక పురోగతి సాధ్యం అన్నారు అందరి భాగస్వామ్యం తో సంఘం అభివృద్ధి సాధ్యం అవుతుందని ఐక్యత తో కలిసి ఉండి వెలమ సంక్షేమ సంఘం ఉన్నతికి తోడ్పడాలన్నారు ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు పురుషోత్తం రావు ముప్పాళ్ళ రాంచందర్ రావు యాచమనేని వెంకటేశ్వర రావు వెలమ సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు

## ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో స్పాట్ అడ్మిషన్స్!

**సుబేదారి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం హనుమకొండ సుబేదారిలోని పీజీ కళాశాలలో ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో కళాశాలను సంప్రదించాలని ఆమె సూచించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలతో కళాశాలకు హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ నిర్మల కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**చిట్యాల: ఆగస్టు 27(వుదయం ప్రతినిధి)**

శాంతినగర్ శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ ఆధ్వర్యంలో గురువారం పోలీసు సిబ్బంది సందీప్, రంజిత్ ఇతర సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరో నలుగురు వ్యక్తులు పరారయ్యారు. ఘటనా స్థలం నుండి రూ. 5,500/- నగదు మరియు 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు సంఘటన స్థలంలో 5,500/- రూపాయలు 52 పేకాట కార్డులను స్వాధీనపరచుకొని టేకుమట్ల గ్రామానికి చెందిన జంగ రమేష్, నూనె కుమార్, కొండగాని అనిల్ లను అదుపులోకి తీసుకొని పరారీలో ఉన్న నిందితులైన ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి శివ, అదే గ్రామానికి చెందిన ఉడుత అనిల్, టేకుమట్ల గ్రామానికి చెందిన తుమ్మల సాగర్, పేసరి విఘ్నేష్, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు ఎక్కడైనా ఇలాంటి చర్యలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



## మృతదేహంపై పూలమాల వేసిన సర్పంచ్ రమేష్

**ఖానాపురం, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రానికి చెందిన మచ్చిక సాంబయ్య (75) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్, వార్డు సభ్యులు మమ్మద్ అజహర్, గుండ్లపల్లి విజయ్ నాయకులు వడ్డే రాజశేఖర్, గంగాపురం రాజు, డెంకల వెంకటేశ్వర్లు, భూక్య నవీన్, చెన్నూరు సత్యం, గంగాపురం అనిల్, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్..



**తొర్రూరు ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులకు రాఖీలు అందించి నువ్వు నాకు రక్షా -నేను నీకు రక్షా -మనమంతా దేశానికి , ధర్మానికి రక్షా అనే మంత్రాన్ని జపిస్తూ రాఖీలు కట్టించడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ చిలుక మనోజ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో రక్షాబంధన్ కు పవిత్ర మైన స్థానం ఉంది. వేద కాలం నుంచి రక్షా భంధన్ పర్వదినం సందర్భంగా సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టి రక్షణ కోరడం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు. విదేశీ విష సంస్కృతి కి అలవాటు పడి నేడు కొంతమంది స్వదేశీ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయి విచ్చలవిడి జీవితాల్ని గడుపుతూ తమ జీవితాలను బలి చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమం లో హర్ష, రాంచరణ్, మణి,బంతి,మానస,స్వప్న, శిరీష, మేఘన తదితరులు పాల్గొన్నారు.

## సన్ షైన్ స్కూల్‌లో ఘనంగా 'రాఖీ' వేడుకలు

**చండూరు,ఆగస్టు27(వుదయం):**



స్థానిక సన్ షైన్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు స్వయంగా రాఖీ ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న మాట్లాడుతూ... రాఖీ పండుగ (రక్షా బంధన్) అనేది అక్కాచెల్లెళ్ళు, అన్నాదమ్ముల మధ్య ఉండే పవిత్రమైన ప్రేమకు, రక్షణకు ప్రతీక అని తెలిపారు. సోదరీమణులు తమ సోదరుల నుదుటన తిలకం దిద్ది, కుడిచేతి మణికట్టుకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించడం మన ఆచారమన్నారు.

రాఖీ కట్టించుకున్న సోదరులు తమ అక్కాచెల్లెల్లకు జీవితాంతం తోడుగా ఉంటామని, ఎలాంటి కష్టం వచ్చినా రక్షణగా నిలుస్తామని మాట ఇస్తూ ప్రేమతో కానుకలు అందిస్తారని పేర్కొన్నారు. ఇది కేవలం రక్తసంబంధానికే పరిమితం కాదని, సమాజంలో సోదరభావాన్ని, పవిత్రమైన అనుబంధాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని వివరించారు. శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ వేడుకలు అలరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ వినయ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్అండ్ఆర్ కాలనీలో తొలి గృహప్రవేశ మహోత్సవం

**దుబ్బగూడెం నిర్వాసితుల కోసం నిర్మించిన కాలనీలో ఘనంగా కార్యక్రమం**

**మంచిర్యాల/మందమర్రి/రామకృష్ణాపూర్/ ఆగస్టు 27(వుదయం ప్రతినిధి)**



మందమర్రి ఏరియాలో సింగరేణి యాజమాన్యం కేకే ఉపరితల గని ముంపు ప్రాంతమైన దుబ్బగూడెం వాసుల కోసం కేటాయించిన సింగరేణి R&R కాలనీలో బుధవారం తొలి గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని రెండు గుంటల స్థలంలో నూతనంగా నిర్మించుకున్న ఇంట్లోకి శ్రీ సిలైతుల శ్రీనివాస్–చైతన్య దంపతులు శాస్త్రోక్తంగా గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాస్–చైతన్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు జీఎం రాధాకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇంటి ప్రారంభోత్సవానికి జీఎం స్వయంగా హాజరుకావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.గృహప్రవేశ కార్యక్రమం అనంతరం R&R కాలనీలో సింగరేణి యాజమాన్యం చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణాలు, అంతర్గత రహదారులు, మంచినీటి బోరు పంపులను జీఎం ఎన్. రాధాకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దనపల్లి ఎంపీటీసీ కొండబత్తుల రామచందర్, కాసిపేట ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు కుంట శేఖర్, పులికోట వంశీతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, దుబ్బగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిషప్ పొలిమేర జయరావు 61 వ జన్మదిన వేడుకలు

**ధర్మసాగర్ ఆగస్టు 27, వుదయం ప్రతినిధి**



ఈరోజు పునీత అంథోని వారి దేవాలయంలో ఓరుగల్లు ముద్దుబిడ్డ ఏలూరు పీఠాధిపతులు డా.మహా ఘన రెవరెండ్ బిషప్ పొలిమేర జయరావు 61 వ జన్మదిన సందర్భంగా పేదవారికి రోగులకు మరియు వృద్ధులకు పండ్లను మరియు చీరలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జోజి బాబు, ఫాదర్ నవీన్, ఫాదర్ కిరణ్, ఫాదర్ సురేష్ , గంగారావు అజయ్ ఆదం, పొలిమేర కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజ్ రోడ్ డ్రైన్ల నిర్మాణం త్వరగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ**

**జగిత్యాల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల పట్టణ నడిబొడ్డున గల తహసీల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజ్ చౌరస్తా వరకు గల రోడ్డు డ్రైన్లు గత 35 సంవత్సరాల క్రితం కట్టినవి అట్టి డ్రైనేజ్ రోడ్డు కూడ ఇందులో తహసీల్ చౌరస్తా రోడ్డులో మోచీ సంఘం నుండి టవర్ వరకు బిటి రోడ్డు పార్క్ ప్రక్క సంధిలో బిటి రోడ్డుకు ఒకే టెండర్ కాగా కాంట్రాక్టర్ పార్క్ పక్కన సందిలోనే రెండు బిట్లు కలిపి పూర్తి చేసినట్టు తెలిసింది కేవలం రోడ్డు మాత్రమే కాకుండా డ్రైన్ల నిర్మాణంకు టెండర్ పిలవక పోవడంతో తర్వాత డ్రైన్లు చేయడానికి మళ్ళీ రోడ్లను తవ్వాల్సిన పరిస్థితి కావున ఇప్పటికైనా రోడ్లతో పాటు డ్రైన్లు కూడ టెండర్ పెట్టండని ఇప్పుడు తహసీల్ చౌరస్తా నుండి టవర్ రోడ్డు అప్రూవల్ ఇచ్చి వెనువెంటనే టెండర్ పిలిచి కేవలం సి సి రోడ్లకు మాత్రమే ప్రపోజల్ తీసుకుని టెండర్ చేయాలని ఎందుకంటే గతంలో కలెక్టర్ దృష్టికి దరఖాస్తు ద్వారా ఇవ్వడం జరిగిందని హనుమాండ్ల జయశ్రీ తెలిపారు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులే సిసి రోడ్డు పైన బిటి రోడ్డు ఎక్కువ కాలం ఉండదని తెలియచేయడంతో గంజ్ రోడ్డు నుండి టవర్ టవర్ నుండి చౌరస్తా రోడ్డు పార్క్ పక్క సందిలో కూడ బిటి రోడ్డును రద్దు పరిచి సిసి రోడ్డు వేయాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని జయశ్రీ తెలిపారు ఈ రోడ్లకు సంబందించి గత 8 సంవత్సరాల నుండి దరఖాస్తు లు ఇచ్చిన ఇప్పటికి చేయక పోవడం మున్సిపల్ అధికారుల పాలక పక్ష సభ్యుల నిర్లక్షానికి నిదర్శనం అని జగిత్యాల జిల్లా ఏర్పడి 2016 అక్టోబర్ 1న జిల్లాగా రూపొంది ఇప్పు టికి దాదాపు 9 సంవత్సరాల 10 నెలలు కావస్తున్న పట్టణ నడిబొడ్డున ముఖ్యమైన రోడ్లను డ్రైనేజ్ నిర్మాణాలు చేసుకోకపోవడం చాల బాధకరం అని మున్సిపాలిటి వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అధికారుల లెక్కలు ప్రజా ప్రతినిదుల మాటలు కేవలం పేపర్లకు మాటలకే పరిమితం అని దీన్ని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి దీన్ని బట్టి పూర్తిస్థాయి అర్థమవుతుందన్నారు 2019 చట్టం ప్రకారం కలెక్టర్ అన్నీ మున్సిపాలిటీలకు ఉన్నతాధికారి కాని ఏ ఒక్క దరఖాస్తును కలెక్టర్ చదివినట్లు చర్యలు తీసుకున్నట్లు కనపడటం లేదన్నారు ఎందుకంటే ఇప్పటికి ఈ రోడ్ల గురించి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపైన దాదాపు వంద వరకు దరఖాస్తులు ఇచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు కూడ నిర్లక్ష్య దోరణితో పని చేయటంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ప్రజలు కట్టే పన్నులతో నడిచే మున్సిపాలిటీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి మొన్నటికి మొన్న డబుల్ బెడ్రూంలను పర్యవేక్షణ కొన్ని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కొరకు మంత్రి వచ్చిన సందర్భంలో హుటాహుటిన కలెక్టర్ అప్రూవల్ లేకుండా కమీషనర్ ఇంజనిరింగ్ అధికారులకు తెలియకుండా పాలక పక్ష సభ్యులకు తెలియకుండా ఒక ఔట్ సోర్సింగ్ అధికారి ఆధ్వర్యంలో జేసీబీ లు టాక్టర్లు బ్లేడ్ ట్రాక్టర్లు తెచ్చి హుటా హుటిన మొరం పోయించిన ప్రజాప్రతినిధులు ఇవన్నీ చేసినప్పుడు కలెక్టర్ దృష్టికి వచ్చిన కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం ఇప్పుడు మున్సిపల్ అధికారులను ఒక పావుగా వాడి వారే (ప్రజా ప్రతినిది) మొత్తం అజామాయిషి చేయడంతో ఒక సందర్భంలో మున్సిపాలిటీ ఉందా? అని ప్రజలు ప్రశ్నించుకునే పరిస్థితి వెంటనే టెండర్ పూర్తి చేసి నిర్మాణం చేయాలని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఇప్పపల్లిలో 500 మెట్రిక్ టన్నుల గోదాం ప్రారంభం...
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

కథలాపూర్ మండలం ఇప్పపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ సంఘం లిమిటెడ్ భూషణ్‌రావుపేట ఆధ్వర్యంలో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు అనంతరం అయన మాట్లాడుతూ సహకార సంఘాల ఆధ్వర్యంలో అనేక గ్రామాల్లో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నూతన రుణాలను అందిస్తున్నామని తెలిపారు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సహకార సంఘాలను బలోపేతం చేశారని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు రైతులకు ఒకే టోకెన్‌తో రుణమాఫీ చేయడంతో పాటు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుంచి రైతుల సంక్షేమం కోసం సుమారు 1 లక్ష కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా భూసేకరణ కోసం సుమారు 2 వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు వేములవాడ నియోజకవర్గానికి కీలకమైన కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం కూడా నిధులు విడుదల చేశామని మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆరా తీశారని తెలిపారు కుడి ఎడమ కాలువల భూసేకరణకు నిధులు విడుదల చేశామని ప్రాజెక్టు పూర్తయితే సుమారు 45 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ సమపాళ్లలో ముందుకు సాగుతున్నామని ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 250 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నామని వేములవాడ–కోరుట్ల మధ్య మూడు లైన్ల రోడ్డు విస్తరణకు సుమారు 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు

అలాగే ఇప్పపల్లి తండా–కలికోట కలికోట–పోతారం భూషణ్‌రావుపేట–రాజరాం తండా రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు కథలాపూర్ మండల కేంద్రంలో 220 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేసి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాయితి నాగరాజు మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు శేఖర్ నాయకులు పులి హరిప్రసాద్ తోట్ల అంజయ్య గంగారెడ్డి ఎండీ అజీమ్ నాగం భూమయ్య వివిధ గ్రామల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి




**రాయికల్ పట్టణంలో 'సర్' ముసాయిదా వార్డు సభ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**రాయికల్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

రాయికల్ పట్టణంలో సర్ ముసాయిదా వార్డు సభ లో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు

సంబంధిత నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని నోటీసులు అందుకున్న వారు అందులో పేర్కొన్న గడువులోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓ లకు సమర్పించాలని సూచించారు అదేవిధంగా ఓటర్ల డేటాలో గుర్తించిన అసాధారణతలు ఉన్న వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా పుట్టిన తేదీల్లో తప్పులు కుటుంబ సభ్యుల మధ్య వయస్సుకు సంబంధించిన అసాధారణ వ్యత్యాసాలు వంటి డేటా లోపాలను పరిశీలిస్తున్నామన్నారు సంబంధిత ఓటర్లు సరైన ఆధారాలను సమర్పించి తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు గ్రామసభల ముఖ్య ఉద్దేశం తొలగించబోయే ఓట్ల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి వారికి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించడం తద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించడమేనని స్పష్టం చేశారు ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లకు సంబంధించి ఏవైనా సందేహాలు అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బిఎల్ఓ ను సంప్రదించాలని కోరారు నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా స్పందించి అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పంపిణీ ఆధారాల స్వీకరణ వివరాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం చేపట్టాలని ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించి తమ ఓటు హక్కు వివరాలను సక్రమంగా నిర్ధారించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున ఎంపిడివో బిఎల్ఓ లు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి




- సమగ్ర ఓటర్ సవరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముని్సపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ 13 వ వార్డు 143 145 వ బూతుల్లో అనంతరం 6వ వార్డు 125 126 127వ బూతుల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పై వార్డు సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు విచ్చేసి ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలిని సమగ్ర ఓటర్ సవరణలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు

అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యత తీసుకొని ఓటర్ మ్యాపింగ్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటరు జాబితా సవరణ మ్యాపింగ్ కోసం ప్రతి వార్డు లో వార్డు సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఓటు జాబితాలో ప్రజలు భారీ ఓటు లేనిచో సంబంధిత ధ్రువపత్రాన్ని బిఎల్ఓ లకు అందజేయాల్సి ఉంటుందన్నారు నూతన ఓటర్ల నమోదు కోసం ఫారం 6 ఓటర్ లిస్టు సవరణ కోసం ఫారం నెంబర్ 8 అభ్యంతరాల కోసం ఫారం నెంబర్ 7 ద్వారా ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ వార్డు సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర వైస్ చైర్మన్ షహీద్ పలువురు కౌన్సిలర్లు అన్నం లావణ్య అనిల్ ఎడ్ల జలజ రమేష్ తోట గంగాధర్ బిఎల్ఓ లు గంగుల అరుణ హిమగిరి వార్డ్ ఆఫీసర్ రవళి బిఎల్ఎ వోలెపు రాజేష్ వార్డు ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్‌లో అధిక దిగుబడులకు వీవిల్స్ పరాగసంపర్కమే కీలకం

**జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**

**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం వల్ల తోటల్లో అధిక దిగుబడులు సాధిస్తున్నారని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్‌లో సమర్థవంతమైన పరాగసంపర్కం జరిగేలా చూడటం ద్వారా పండ్ల గెలలలో ఫ్రూట్ సెట్ (కాయల ఏర్పాటును) పెంచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ పరాగసంపర్క వీవిల్స్ విడుదల కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పాల్గొని రైతులకు వీవిల్స్ ప్రాధాన్యతను వివరించారు. ఆయిల్‌పామ్ పంటలో సహజ పరాగసంపర్కం ప్రధానంగా వీవిల్స్ ద్వారా సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. గాలి ద్వారా జరిగే పరాగసంపర్కం పరిమితంగా ఉండగా, వీవిల్స్ పుష్పాల మధ్య పరాగాన్ని సమర్థవంతంగా తీసుకెళ్లడం ద్వారా అధిక స్థాయిలో పరాగసంపర్కం జరిగి ఎక్కువ ఫ్రూట్ సెట్ ఏర్పడుతుందని వివరించారు.

ఆయిల్‌పామ్ తోటల్లో వీవిల్స్ సంఖ్య, వాటి కార్యకలాపాల ను రైతులు క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. తోటలో పరాగసంపర్కం సక్రమంగా జరగకపోవడం, పండ్ల గెలల్లో కాయల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలను గమనించినప్పుడు సంబంధిత ఉద్యానశాఖ అధికారులను సంప్రదించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయిల్‌పామ్‌లో మంచి దిగుబడులు సాధించేందుకు సమతుల్య ఎరువుల యాజమాన్యం, తగిన నీటి సరఫరా, డ్రిప్ సేద్యం, కలుపు నివారణ, పుష్పించే దశలో సరైన యాజమాన్యం, పురుగు–తెగుళ్ల పర్యవేక్షణతో పాటు సమర్థవంతమైన పరాగసంపర్కం కూడా ఎంతో ముఖ్యమని శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రైతులు ఆయిల్‌పామ్ తోటలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం మెరుగైన దిగుబడులు సాధిస్తున్నారని, భవిష్యత్తులో కూడా రైతులకు ఉద్యానశాఖ తరపున అవసరమైన సాంకేతిక సూచనలు, అవగాహన కార్యక్రమాలు అందిస్తామని ఆయన తెలిపారు.

రైతులు తమ ఆయిల్‌పామ్ తోటలను నిరంతరం పరిశీలిస్తూ వీవిల్స్ లభ్యత, పరాగసంపర్క పరిస్థితి, పుష్పాలు మరియు ఫ్రూట్ సెట్‌ను క్రమం తప్పకుండా గమనించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సూచించారు.



# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**




తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం TGEJAC రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని IDOC గేట్ వద్ద నిర్వహించిన మహా ధర్నా అపూర్వ విజయాన్ని సాధించింది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు తరలివచ్చి ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఉదయం నుంచే ఉద్యమ ప్రాంగణం నినాదాలతో హోరెత్తగా, జానపద కళాకారుల బృందాలు తమ అద్భుత ప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసే జానపద గీతాలు, ఉద్యమ పాటలు, నృత్య ప్రదర్శనలతో ఐడీఓసీ ప్రాంగణం ఉద్యమోత్సాహంతో మార్మోగింది. కళాకారుల ప్రతి పాట ఉద్యోగుల ఐక్యతను, పోరాట స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది. ఈ సందర్భంగా చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. PRC అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు DAలు విడుదల, CPS రద్దు చేసి OPS పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డుల సమర్థవంతమైన అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, GO-25 సవరణ, GO-190 అమలు వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమం ఎవరికీ వ్యతిరేకం కాదని, ఉద్యోగుల హక్కుల సాధన కోసమేనని స్పష్టం చేశారు. ఈరోజు ప్రదర్శించిన ఐక్యత సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం, అలాగే రాష్ట్రవ్యాప్త తదుపరి ఉద్యమ కార్యక్రమాలకు మరింత బలాన్నిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఉద్యోగులు అన్ని వర్గాలుగా ఒకే వేదికపై నిలబడి ఈ మహా ధర్నాను విజయవంతం చేయడం ఉద్యమ చరిత్రలో ఒక విశేష ఘట్టమన్నారు. టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేక భూమిక పోషిస్తూ, ధర్నాకి వెన్నుముకగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి గందు సురేష్, కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, గోడిశాల శ్రీనివాస్, సాజిద్ అలీ, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు కంపెల్లి రమేష్, సురేష్, ఎంపీడీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, పెన్షనర్స్ సంఘం కార్యదర్శి రాజంరాజు, వక్త తూము నర్సయ్య, జిహెచ్ఎం అధ్యక్ష, కార్యదర్శులు జింక మల్లేశం, సురేందర్, పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు జి కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కే కుమారస్వామి, కాంపెల్లి లక్ష్మణ్, ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ సంతోష్, ఎం సతీష్, డిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్ కిషన్ రావు, సంతోష్ రెడ్డి, టి ఆర్ టి ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి శ్రీనివాస్, కే సంతోష్ కుమార్, టిపిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పరుశరాములు, టి పి టి యు రాష్ట్ర బాధ్యులు సారయ్య, మహేందర్, ఆర్ యు పి పి అధ్యక్ష, కార్యదర్శులు సత్తు కనకయ్య, సమీఉల్లా ఖాన్, టి ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు ఏ రవి, బి కిషోర్, పి ఈ టి ఏ అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్, డి రమేష్, బి టి ఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్, ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు రవీంద్రచారి, నరేష్, సమర్ సేన్, మధుబాబు, టీఎన్జీఓస్ గ్రామీణ సంఘం, కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి సరిత, మంథని సంఘం అధ్యక్షులు నూకల శంకర్, కార్యదర్శి పవన్ రావు మరియు వారి సంఘ సభ్యులు, పీఏఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, ఉస్మాన్, రామ్ కుమార్, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాం కుమార్, హాస్టల్ వార్డెన్ ఫోరమ్ అధ్యక్షులు బొప్పు రమేష్, కార్యదర్శి వెంకట స్వామి, మెడికల్ ఫోరం ప్రతినిధులు వీరగోని శ్రీనివాస్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, పంచాయత్ సెక్రటరీ ఫోరమ్ సంతోష్, నిశాంత్ రావు, వెటరినరీ ప్రతినిధులు అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్, ఉద్యోగులు మధులిక, రీటా కుమారి, స్వాతి, స్నేహ, మంగ , అంగన్వాడీ టీచర్స్ లు పాల్గొన్నారు. "ఉద్యోగుల ఐక్యతే విజయానికి మార్గం", "మా హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది" అనే నినాదాలతో మహా ధర్నా విజయవంతంగా ముగిసింది.

# ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

**'సర్' ముసాయిదా గ్రామ సభ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సర్ ముసాయిదా గ్రామ సభ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన (షిఫ్టెడ్) మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు సంబంధిత నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని నోటీసులు అందుకున్న వారు అందులో పేర్కొన్న గడువు లోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓ కు సమర్పించాలని సూచించారు ఆధార్ కార్డు కాకుండా రేషన్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాస్‌పోర్ట్ కుల ధృవీకరణ పత్రం తదితర గుర్తింపు పత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించే అవకాశం ఉంటుందని తెలిపారు నోటీసులో పేర్కొన్న తేదీన లేదా అంతకంటే ముందే అవసరమైన పత్రాలను సమర్పిస్తే పరిశీలన అనంతరం సంబంధిత ఓటరు వివరాలను ఆన్‌లైన్‌లో సరిచేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు అదేవిధంగా ఓటర్ల డేటాలో గుర్తించిన అసాధారణతలు (అనోమాలీస్) ఉన్న వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా పుట్టిన తేదీల్లో తప్పులు కుటుంబ సభ్యుల మధ్య వయస్సుకు సంబంధించిన అసాధారణ వ్యత్యాసాలు తెలుగు–ఇంగ్లీష్ అనువాదంలో ఇంటిపేర్లు మారడం వంటి డేటా లోపాలను పరిశీలిస్తున్నామని తెలిపారు సంబంధిత ఓటర్లు సరైన ఆధారాలను సమర్పించి తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు అదే సమయంలో మరణించిన వారు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు గ్రామసభల ముఖ్య ఉద్దేశం తొలగించబోయే ఓట్ల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి వారికి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించడం తద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించడమేనని స్పష్టం చేశారుbప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లకు సంబంధించి ఏవైనా సందేహాలు అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని కోరారు నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా స్పందించి అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పంపిణీ ఆధారాల స్వీకరణ వివరాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం చేపట్టాలని ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించి తమ ఓటు హక్కు వివరాలను సక్రమంగా నిర్ధారించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నర్సింహ రావు తహసీల్దార్ వరప్రసాద్ ఎంపిడివో బిఎల్ఓ లు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వారిగా వార్డు సభలు

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్ఐ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తేదీ 27 8 2026 గురువారం కోరుట్ల పట్టణంలోని 33 వ వార్డులలో గల పోలింగ్ కేంద్రాల వారిగా వార్డు సభలు నిర్వహించారు గురించి పేర్లు చదివి వినిపించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని సమగ్ర ఓటర్ సవరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహిద్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు బిఎల్ఓ లు ఆర్పి లు సూపర్వైజర్స్ వార్డ్ ఆఫీసర్స్ వార్డుల ప్రజలు తదితేరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత కు ఉపయోగకరం అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



ఏటీసీ లో 2026-27 విద్య సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్స్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఏటీసీ లో వృత్తి విద్యా అభ్యసించిన 98 మంది విద్యార్థిని విద్యార్థులు కార్పొరేట్ సంస్థలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అన్నారు 36 కోట్ల తో ఏటీసీ ల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వివేక్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఏటీసీ లో స్పాట్ అడ్మిషన్స్ 2026-27 విద్యా సంవత్సరానికి పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ గేమ్స్ నిర్వహణ పై సమావేశం



**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి**

కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల బాలికల ఉన్నత పాఠశాలలో కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం అధ్యక్షతన ఎస్ జి ఎఫ్ గేమ్స్ కోరుట్ల మండల స్థాయి నిర్వహణ గురించి సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో మండలంలో జరిగే ఈ గేమ్స్ యొక్క తేదీలను ప్రకటించారు ఇట్టి పోటీలలో కోరుట్ల మండలంలోని అన్ని పభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవల్సిందిగా సూచించారు ఇట్టి పోటీలలను అండర్ -14 అండర్ -17 విభాగాలలో బాల బాలికలకు కోరుట్ల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది ఇట్టి పోటీల యొక్క తేదీలు కబడ్డీ తేది 7 9 2026 సోమవారం అండర్ -14 అండర్ -17 బాల బాలికలకు ఖో ఖో తేదీ 8 9 2026 మంగళ వారం అండర్ -14 అండర్ -17 బాల బాలికలకు వాలీబాల్ తేదీ 9 9 2026 బుధవారం అండర్ -14 అండర్ -17 బాల బాలికలకు అథ్లెటిక్స్ తేదీ 10 9 2026 గురువారం అండర్ -14 అండర్ -17 బాల బాలికలకు జరుగుతాయి వయస్సు అండర్ -14 బాల బాలికలు 1 1 2013 తర్వాత జన్మించి ఉండాలని అండర్-17 బాల బాలికల 1 1 2010 తర్వాత జన్మించి ఉండాలని ఇట్టి పోటీలలో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా ఎస్ జి ఎఫ్ ఫారం నింపి అందులో తప్పనిసరిగా విద్యార్థి యొక్క ఆధార్ పిన్ నంబర్ వేసి తీసుకురాలని తప్పుడు సమాచారంతో వచ్చిన వారిని పోటీల నుండి తొలగించబడును ఇట్టి సమావేశంలో కోరుట్ల మండల కన్వీనర్ బి శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్ విజయ్ కుమార్ గీత మహిపాల్ రెడ్డి శ్రీలత శ్రీకాంత్ స్మిత లక్ష్మణ్ పాల్గొన్నారు మరిన్ని వివరాలకు బి శ్రీనివాస్ -9440447486 విజయ్ కుమార్-9951518737 లను సంప్రదించండి

# మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్




**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉద్యోగుల సమస్యల మీద జేఏసీ & టీఎన్జీవోల చేపట్టిన మహాధర్నా కార్యక్రమం PRC ని వెంటనే అమలు చేయాలి, పెండింగ్ లో ఉన్న 6DAలను వెంటనే విడుదల చేయాలి.,CPSను రద్దు చేసి OPSను పునరుద్ధరించాలి, హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కార్మికులకు సంబంధించిన ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి అంటూ చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు ప్రకటించన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల ఉద్యోగులు, ఓదెల మండల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై అవగాహన

**ధర్మారం గ్రామ సభ లో ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించిన సర్పంచ్ రంజిత్ రెడ్డి**

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించచారు ఇట్టి గ్రామ సభకు కోరుట్ల మండల తహసీల్దార్ కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఫామ్ గురించి గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి గ్రామ ప్రజలకు వివరించారు ఎస్ఐఆర్ ఫామ్‌కు సంబంధించిన అంశాలు ప్రజలు అందించాల్సిన వివరాలు పాటించాల్సిన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించి తమకు సంబంధించిన వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ రంజిత్ రెడ్డి తెలిపారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కోరుట్ల మండల రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
- **బర్ధిపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 27 (వుదయం విలేకరి )**



ఇబ్రహీంపట్నం మండలం బర్ధిపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు.

### 70 గ్రామాల్లో రీ సర్వే

సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు బర్ధిపూర్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు రైతులు గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మెట్పెల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహ రావు తహసీల్దార్ వరప్రసాద్ రెవెన్యూ అధికారులు సర్వేయర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ లోపాలతో మాలలకు తీవ్ర అన్యాయం




- **ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి**
- **జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న నల్లల కనకరాజు**

**పెద్దపల్లి,ఆగస్టు27 (వుదయం ప్రతినిధి)**

విద్యా,ఉద్యోగ అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని,రోస్టర్ విధానాన్ని సమీక్షించి వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న నల్లల కనకరాజు పిలుపునిచ్చారు.గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నల్లల కనకరాజు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని గుర్తుచేశారు.ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రోస్టర్‌లో 22వ స్థానం మహిళలకు,46వ స్థానం పురుషులకు కేటాయించడం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అన్యాయం జరుగుతోందని,ఒక తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయేలా ఈ విధానం ఉండకూడదని స్పష్టం చేశారు.గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నామని, రాష్ట్రంలోని మంత్రులు,ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.మాల విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్నప్పటికీ,నియామకాల సమయంలో రోస్టర్ లోపాల వల్ల వారి కష్టం వృథా అవుతోందని వాపోయారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ,ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు,విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. మాలలకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అరికట్టి,విద్య,ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 31లోపు ప్రభుత్వం ఈ సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కరీంనగర్ నగర అధ్యక్షులు మద్దెల రాజేందర్,మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగం కుమార్,రాష్ట్ర నాయకులు గూళ్ళ రాజు,కోదాటి రాజకొమురయ్య, కుంచం మల్లయ్య,కట్టెకోల మధు,మట్ట రాజయ్య,కాసర్ల సాంబశివ రావు, పెద్దపెల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గొర్రె జితేందర్ జిల్లా నాయకులు ఎర్ర రాజయ్య మద్దెల శ్రీను,బండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణతోనే బంగారు భవిష్యత్తు



**రాఖీ వేడుకల్లో మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ దయా అరుణ**

**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

బాలికల రక్షణ, విద్య, సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం సుల్తానాబాద్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్, వికలాంగుల పాఠశాల, చిల్డ్రన్స్ హోమ్‌తో పాటు పలు సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో రాఖీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) అన్నది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని తెలిపారు. రాఖీ కట్టడం ద్వారా కేవలం అన్నాచెల్లెళ్ల బంధాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో మహిళలు, బాలికల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలనే సందేశాన్ని కూడా చాటవచ్చన్నారు. అలాగే బాలికలు, మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, రక్షణ వ్యవస్థలు, మహిళా సాధికారత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. బాలికలకు తమ హక్కులు, ప్రభుత్వ సహాయ పథకాల గురించి అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు. రాఖీ వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థినులు పరస్పరం రాఖీలు కట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పండుగ సందర్భంగా ప్రేమ, ఆప్యాయత, బాధ్యత, సమానత్వం వంటి విలువలను పిల్లలకు వివరించారు. బాలికల సంరక్షణ, విద్య, భద్రతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత, కేడర్ ఎన్జీవో ఆఫీసర్ సతీష్, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నరేడ్ల స్వామితో పాటు సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు. బాలిక సురక్షితంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది.. బాలిక విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుంది.. బాలిక సాధికారత సాధిస్తే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుంది అనే సందేశంతో రాఖీ వేడుకలు కొనసాగాయని జిల్లా కోఆర్డినేటర్ వివరించారు.

# ప్రజల నడ్డివిరిచే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



- **తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రాస్తారోకో...**
- **పేద మధ్యతరగతి కుటుంబాలపై అదనపు విద్యుత్ భారం మోపొద్దు**
- **తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చిట్నేని రఘు**

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని మోపే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు

### స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై కొత్త భారం వద్దు

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై కొత్త భారం వేయవద్దని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమయంలో విద్యుత్ రంగంలో కొత్త భారాలు మోపడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక ఒత్తిడి పడుతుందన్నారు ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ప్రజలకు మేలు చేసే విధానాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు సామాన్యులపై అదనపు భారం పడే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పడే విధానాలను ప్రభుత్వం అమలు చేయడం మానుకోవాలన్నారు ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటికే విద్యుత్ బిల్లులు నిత్యావసరాల ధరలు ఇతర ఖర్చులతో సామాన్య కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఈ పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో భారం మోపడం ప్రజలకు ఆందోళన కలిగించే అంశమన్నారు స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ప్రజల పక్షాన ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారునిరసన సందర్భంగా నాయకులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ రంగంలో తీసుకునే నిర్ణయాలు సామాన్య వినియోగదారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమం ద్వారా స్మార్ట్ మీటర్ల అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు సుఖేందర్ గౌడ్ లింగంపల్లి సంజీవ్ సాయి రెడ్డి శివారెడ్డి రాజన్న నాగరాజు సోమిడి ప్రశాంత్ కోరుట్ల రాజు మందుల విజయ్ ఆరిఫ్ మతిన్ ఇర్ఫాన్ ముస్తఫా ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న మెట్‌పల్లి గ్రామ సభలో జువ్వాడి నర్సింగ రావు

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం చిన్న మెట్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో నమోదైన వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు ఓటరు జాబితాలో పేర్లు చిరునామా వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరి చేసుకోవాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జువ్వాడి నర్సింగ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి తహసీల్దార్ కృష్ణ చైతన్య గ్రామ సర్పంచ్ రహీమ్ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు

**మెట్‌పల్లి ఆగస్టు 27 (వుదయం విలేకరి)**



మెట్‌పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ కు ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను జువ్వాడి భవన్‌లో నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు సౌభాగ్యం శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు మహిళల భద్రత సంక్షేమం గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల నాయకులు , పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్కులు , పలకలు పంపిణీ

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

సంస్కృతి సేవ సమితి వ్యవస్థాపకులు సామాజిక సేవకులు నీలి మణిదీపక్ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ 19వ వార్డులో గల ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులు పలకలను పంపిణి చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నీలి మణిదీపక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి అతీక్ మిట్టపల్లి శేఖర్ ఎండి ఆమేర్ జిల్లా మణిరాజ్ నీకుంజ్ కృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిలు



**జగిత్యాల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీలు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్ శరత్ రావు జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల పెంపకం పై ఉచిత శిక్షణ



**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

జిల్లా వ్యవసాయ అధికారి గారు రైతులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు మంచి భవిష్యత్తు ఉంది. మహిళా సర్పంచుల ఈ రోజు ఉత్సాహంగా శిక్షణ తీసుకోవడం జరిగింది. పి.జె.టి ఎస్.ఎయు శాస్త్రవేత్త డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ గారు పుట్టగొడుగుల యూనిట్ ప్రారంభం పద్ధతి నుండి మార్కెటింగ్ వరకు సుదీర్ఘంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ, మన స్థానిక మహిళలు శిక్షణ పొందితే వారికి మార్కెటింగ్ గొలుసును ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాలకుర్తి మండల రైతులకు పాలకుర్తి వ్యవసాయ శాఖ మరియు PJTSAU – ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మన రైతు వేదిక, పాలకుర్తి నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. PJTSAU శాస్త్రవేత్త డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ గారు పుట్టగొడుగుల యూనిట్ ప్రారంభం నుండి మార్కెటింగ్ వరకు సవివరంగా వివరించారు. ఇందులో సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ తయారీ, అనుకూల వాతావరణం, సంరక్షణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి (DAO) గారు శిక్షణలో పాల్గొన్న రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వ్యవసాయ అనుబంధ రంగాలకు మంచి భవిష్యత్తు ఉంది, రైతులు కేవలం పంటల పైనే ఆధారపడకుండా పుట్టగొడుగుల వంటి అనుబంధ రంగాలను ఎంచుకుంటే అదనపు ఆదాయం పొందవచ్చు" అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ బండి ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ, మన స్థానిక మహిళలు ఈ పుట్టగొడుగుల సాగులో శిక్షణ పొందితే, వారికి మార్కెటింగ్ గొలుసు (Marketing Chain) ఏర్పాటు చేసి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ శిక్షణ మొదటి విడతగా మహిళా సర్పంచులు,గ్రామాల్లోని స్థానిక యువత మరియు మహిళ గ్రూపులకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా తమ గ్రామాల్లో ఇతరులకు శిక్షణ ఇచ్చే విధంగా తీర్చిదిద్దడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్ , జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు ( DAO ఆఫీస్ పెద్దపల్లి ) జే.కాంతారావు , వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, సర్పంచులు పాలకుర్తి, రాణాపూర్, జీడి నగర్,గుడిపల్లి మరియు రామారావు పల్లి ఏ .ఈ .ఓ లు ఎం. సువర్ణరేఖ, కే .శ్రీకాంత్ , జే.సుష్మ మరియు అధిక సంఖ్యలో సన్న చిన్నకారు రైతులు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎస్ఐ సంజీవరెడ్డి**

**మునగాల, ఆగస్టు 27 (వుదయం):**



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారుల పక్కన మద్యం విక్రయాలు నిషేధించాలని, హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల వద్ద వాహనాలను రోడ్డుపై నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి పక్కన ఉన్న వ్యాపార దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్లపై జరిగే కార్యకలాపాలపై నిఘా ఉండేలా కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మరింత పెంచవచ్చని తెలిపారు. ఎస్ఐ సంజీవరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల ముందు వాహనాలను రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని అన్నారు. జాతీయ రహదారిపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రహదారి పక్కన ఉన్న హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల యజమానులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీగా అక్రమ మద్యం పట్టివేత

**కోరుట్ల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లాలో ఎక్సైజ్ అధికారులు భారీగా అక్రమమద్యాన్ని పట్టుకున్నారు మెట్పల్లి ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం కథలాపూర్ మండలం ఎక్స్ రోడ్ వద్ద చేపట్టిన మెరుపు తనిఖీల్లో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకుందామని ప్రత్యేకంగా తయారు చేసిన వాహనంలో మద్యం తరలిస్తున్నారని పైకి చూస్తే వాహనం ఖాళీగా కనిపించేలా లోపల మినీ రూమ్లో ఏర్పాటు చేశారు ఆ రూములో 70 కాటాల మద్యాన్ని తరలిస్తున్నారని తెలిపారు మహారాష్ట్రలోని దాద్రా నగర్ హవేలీ డామన్ దయ్యు నుంచి ఇట్టి మద్యాన్ని తెలంగాణకు తరలిస్తున్నట్లు తెలిసింది ఇక్కడ 2 లక్ష 80 వేల రూపాయల విలువ చేసే ఇట్టి మద్యం తెలంగాణలో 6 లక్షల 98 వేల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. సుమారు 4 లక్షల 18 వేల రూపాయల వ్యత్యాసం ఉంది కథలాపూర్ మండలంలోని బెల్టు షాపులో టార్గెట్గా ఈ దందా సాగుతుందన్నారు మహారాష్ట్రలోని బివాండి కి చెందిన ప్రవీణ్ పై ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో నిఘా పెట్టి ఇట్టిగుట్టు చేశామన్నారు.

# ఎస్ఐఆర్ పనుల్లో తీవ్ర జాప్యం

### మెట్పల్లి తహసిల్దార్ సస్పెండ్

**మెట్ పల్లి ఆగస్టు 27 (వుదయం విలేకరి)**



విధుల్లో నిర్లక్ష్యం వహించిన మెట్పల్లి తహసిల్దార్ నేతా పై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు మెట్పల్లి ఆర్డీవో నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం భూభారతి ప్రత్యేక ఓటర్ సవరణ ఎస్ఐఆర్ పనుల్లో తీవ్ర జాప్యం నిర్లక్ష్యం వహించడం పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హెచ్చరిక నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు తహసిల్దార్ నీతను సస్పెండ్ చేస్తూ గురువారం కలెక్టర్ బి సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు మిగతా స్థానంలో ముస్తార్ పాషాను మెట్పల్లి తాసిల్దార్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు కలెక్టర్ హెచ్చరికల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.